జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | సోమవారం 24 ఆగస్టు 2026 | సంపుటి : 01 | సంచిక :221 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.


ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద


Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## డీలిమిటేషన్ బిల్లు కోసమే లోక్‌సభను ఇంకా కొనసాగిస్తున్నారా



- మోదీ సర్కార్‌పై జైరాం రమేశ్ విమర్శలు
- 'డీలిమిటేషన్ బిల్లు ఆమోదం కోసం అమిత్ షా 2/3 మెజారిటీ కోసం ప్రయత్నిస్తున్నారా?'
- లోక్‌సభ ప్రొరోగేషన్ ఆలస్యం వెనుక దురుద్దేశాలు ఉన్నాయా
- కేంద్రంపై జైరాం రమేశ్ ధ్వజం

## పరిశ్రమలకు కొత్త ఊపు



- ప్రపంచ నౌకా నిర్మాణ కేంద్రంగా మారగల సత్తా భారత్‌కు ఉంది
- బెంగాల్‌లో రూ.3,500 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు రాజ్‌నాథ్ శంకుస్థాపన
- జీఆర్ఎస్ఈకి మూడు, యంత్ర ఇండియాకు రెండు ప్రాజెక్టులు
- కొత్త ప్రాజెక్టులతో ఉద్యోగాలు, ఎంఎస్ఎంఈలకు అవకాశాలు పెరుగుతాయి
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



### ఏపీ లిక్కర్ రవాణా స్కాం

## మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అరెస్ట్

- ఏపీ మద్యం రవాణా కుంభకోణంలో మాజీ మంత్రి కారుమూరి అరెస్ట్
- హైదరాబాద్ కొండాపూర్‌లో అదుపులోకి తీసుకున్న ఈడీ అధికారులు
- ఇప్పటికే కారుమూరి కుమారుడితో సహా ముగ్గురిని అరెస్ట్ చేసిన దర్యాప్తు సంస్థ
- రూ.195 కోట్లకు పైగా ఖజానాకు నష్టం జరిగిందని ప్రధాన ఆరోపణ
- ముందస్తు బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేయడంతో తప్పని అరెస్ట్

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ మద్యం రవాణా కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు ఆదివారం అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు నిందితులు అరెస్ట్ కాగా, తాజాగా కారుమూరి అరెస్ట్‌తో దర్యాప్తు కీలక దశకు చేరుకుంది. ఇటీవల కారుమూరి నాగేశ్వరరావు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. జూలై 29న ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన - మిగతా3లో

# విశాఖ వేదికగా 'బ్రిక్స్' క్రీడా తీర్మానం

- కీలక ప్రతిపాదనలు చేసిన భారత్
- విశాఖపట్నంలో ముగిసిన బ్రిక్స్ క్రీడా మంత్రుల సమావేశం
- క్రీడల్లో పరస్పర సహకారానికి సభ్య దేశాల ఉమ్మడి ప్రకటన
- క్రీడా ఉత్పత్తుల తయారీ, సంప్రదాయ క్రీడలపై భారత్ కీలక ప్రతిపాదనలు
- 'మేక్ ఇన్ ఇండియా, ప్లే ఇన్ ఇండియా' నినాదంతో ముందుకు వెళ్లాలన్న కేంద్ర మంత్రి
- భేటీకి ముందు విశాఖలో బ్రిక్స్ ఫ్రెండ్‌షిప్ సైక్లింగ్ ఈవెంట్




**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం వేదికగా జరిగిన బ్రిక్స్ క్రీడా మంత్రుల సమావేశం-2026 విజయవంతంగా ముగిసింది. క్రీడారంగంలో సభ్య దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రూపొందించిన 'బ్రిక్స్ క్రీడా ఉమ్మడి ప్రకటన'కు సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. చర్చలు, పరస్పర గౌరవం, సమ్మిళితత్వంతో ముందుకు సాగాలని దేశాలు పునరుద్ఘాటించాయి. భారత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బ్రిక్స్ సభ్య దేశాల క్రీడా మంత్రులు, సీనియర్ ప్రతినిధులు పాల్గొన్నారు. క్రీడల అభివృద్ధి, భవిష్యత్ సహకారంపై కీలక ప్రాధాన్యతలను చర్చించారు. సమావేశాన్ని ప్రారంభించిన కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ, కేవలం ప్రకటనలకే పరిమితం కాని బలమైన బ్రిక్స్ క్రీడా భాగస్వామ్యాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. "అథ్లెట్లు, కోచ్‌ల మార్పిడి, ఉమ్మడి పోటీలు, క్రీడా విజ్ఞానాన్ని పంచుకోవడం వంటి అంశాల్లో వాస్తవ వేదికలను సృష్టించాలి" అని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ తన క్రీడా వ్యవస్థను సమూలంగా మారుస్తోందని, క్షేత్ర స్థాయి నుంచి పతకాల వేదిక వరకు అవకాశాలను సృష్టిస్తోందని - మిగతా3లో

## కేసు నుంచి తప్పించండి

# ఎంతైనా ఇస్తాం!

- జనసేన ఎంపీ లింగమనేని కుమారుడు సంజూష్ యాక్సిడెంట్ చేసిన కేసులో పోలీసులతో భారీ మొత్తంలో సెటిల్‌మెంట్
- నిందితుడి కుటుంబం, మాదాపూర్ ఠాణాలో ఓ ఉన్నతాధికారి ఒకే సామాజిక వర్గం కావడంతో సయోధ్య
- అందుకే ఘటన జరిగిన ఐదు రోజులపాటు దాచిపెట్టిన పోలీసులు
- ఎఫ్ఐఆర్‌లో అనుకూల సెక్షన్ల నమోదుపై అధికారులపై రాష్ట్ర పోలీసు బాస్ ఆగ్రహం
- నేడు పోలీసులకు చేరనున్న ఎంవీఐ సమగ్ర నివేదిక



**హైదరాబాద్**

జనసేన ఎంపీ లింగమనేని రమేష్ కుమారుడు సంజూష్ యాక్సిడెంట్ చేసిన కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. కేసు నుంచి తప్పిస్తే ఎంత పెద్ద మొత్తమైనా ఇస్తామని పోలీసులతో చెప్పినట్లు తెలిసింది. మాదాపూర్ ఠాణాలో ఓ ఉన్నతాధికారి, లింగమనేని కుటుంబం ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో భారీ మొత్తంలో సెటిల్‌మెంట్ జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. ఈనెల 16న హైదరాబాద్‌లో ఇనార్బిట్ మాల్ వద్ద లింగమనేని సంజూష్ తన ఆస్టన్ మార్టిన్ లగ్జరీ కారులో అతివేగంగా దూసుకొచ్చి రోడ్డు దాటుతున్న లైఫ్‌స్టైల్ స్టోర్ ఉద్యోగిని భారతీ ముఖిని ఢీకొట్టడంతో ఆమె మృతి చెందిన సంగతి తెలిసిందే. పోలీసులు ఐదు రోజులపాటు ఈ రోడ్డు ప్రమాదం విషయాన్ని - మిగతా3లో



## పార్లమెంట్ సమావేశాలు ముగియలేదు, వాయిదానే వేశారు

- కీలక బిల్లు ఆమోదం కోసమేనా? తెర వెనక ఏం జరుగుతోంది?
- ఆగస్టు 13న నిరవధికంగా వాయిదా పడిన ఉభయ సభలు
- పది రోజులు గడిచినా జారీ కాని ప్రొరోగ్ ఉత్తర్వులు
- మహిళా రిజర్వేషన్ అమలుకు కేంద్రం కసరత్తు చేస్తున్నట్లు చర్చ

## ప్రభుత్వ పాఠశాలలపై కూటమిది అబద్ధాల ప్రచారం

- కూటమి ప్రభుత్వంపై మాజీ సీఎం జగన్ తీవ్ర విమర్శలు
- యూడైస్ గణాంకాలతో ప్రభుత్వ వాదనలు అబద్ధమని ఆరోపణ
- ప్రభుత్వ పాఠశాలల్లో 5.56 లక్షల మంది విద్యార్థులు తగ్గారని వెల్లడి
- ప్రైవేటుకు మేలు చేసేందుకే ప్రభుత్వ విద్యను బలహీనపరుస్తున్నారని విమర్శ
- తమ హయాంలో నాడు-నేడు, ట్యాబ్‌లతో విద్యారంగాన్ని మార్చామని వెల్లడి



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల విద్యా రంగంపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు భారీగా తగ్గిపోతున్నారని, కూటమి ప్రభుత్వం మాత్రం అబద్ధపు ప్రచారాలు చేసుకుంటోందని విమర్శించారు. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖకు చెందిన యూడైస్ ప్లస్ (ఖణ×ూజుం) గణాంకాలను ఉటంకిస్తూ సోషల్ మీడియా వేదికగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రైవేటు పాఠశాలల నుంచి 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని ప్రచారం చేసుకోవడంపై జగన్ మండిపడ్డారు. ఇది వాస్తవమైతే ప్రభుత్వ పాఠశాలల్లో - మిగతా3లో


## మళ్లీ దేశవ్యాప్త ఆందోళనకు సిద్ధం!

- కేంద్రం హామీలపై సీజేపీ కీలక భేటీ
- కేంద్రం ఇచ్చిన హామీల అమలుపై సోమవారం సీజేపీ సమీక్ష
- ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణ, పరిహారం అంశాల్లో పురోగతి లేదని ఆరోపణ



# పరిశ్రమలకు కొత్త ఊపు

ప్రపంచ నౌకా నిర్మాణ కేంద్రంగా మారగల సత్తా భారత్‌కు ఉందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. నౌకా నిర్మాణ రంగంలో ఏర్పడిన అవకాశాలను భారత్ అందిపుచ్చుకోవాలని అన్నారు. బంగాల్‌లోని కోల్‌కతా నుంచి గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ (జీఆర్ఎస్ఈ), యంత్ర ఇండియా లిమిటెడ్ విస్తరణకు సంబంధించిన రూ.3,500 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు ఆదివారం ఆయన వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ప్రపంచ నౌకా నిర్మాణ రంగంలో ప్రస్తుతం ఒక రకమైన ఖాళీ ఏర్పడుతోందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈ అవకాశాన్ని భారత్ ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నా రు. భారత్ ప్రపంచ షిప్‌బిల్డింగ్ హబ్‌గా మారగలదని అన్నారు. రక్షణ రంగంలో స్వావలంబన సాధించాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి ఈ ప్రాజెక్టులు దోహదం చేస్తాయని చెప్పారు. దేశీయంగా యుద్ధ నౌకల తయారీ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు విదేశాలపై ఆధారపడటాన్ని మరింత తగ్గించేందుకు ఇవి ఉపయోగపడతాయని వివరించారు. బంగాల్‌లో పారిశ్రామిక రంగంలో కొత్త మార్పు కనిపిస్తోం దని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. గతంలో రాష్ట్రం నుంచి పరిశ్ర మల మూసివేతలు, లాకౌట్ల వార్తలు ఎక్కువగా వచ్చేవని, ఇప్పుడు కొత్త ప్రాజెక్టుల ప్రారంభ వార్తలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. కొత్త పెట్టుబడులతో పరిశ్రమలకు ఊతం లభించడంతో పాటు భారీగా ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని చెప్పారు. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (మీవీజుం) రక్షణ ఉత్పత్తి రంగంలో భాగస్వాములు కావడానికి అవకాశాలు పెరుగుతాయని వివరించారు.



**'స్వావలంబనకు ఇవి కీలక అడుగులు'**

దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంలో రక్షణ రంగానికి కీలక స్థానం ఉందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఎర్రకోట నుంచి ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తావించిన సప్తధార అభివృద్ధి మార్గాల్లో రక్షణ రంగం కూడా ఒకటని గుర్తుచేశారు. దేశ రక్షణ అవసరాలను సాధ్యమైనంత వరకు దేశీయంగానే తీర్చాలన్న లక్ష్యంతో కేంద్రం ముందుకు సాగుతోందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ రంగ సంస్థల మౌలిక వసతులను బలోపేతం చేయడం కీలకమని పేర్కొన్నారు. ఈ పెట్టుబడులు కేవలం నేటి అవసరాల కోసం కాదని, భవిష్యత్తు కోసమని అన్నారు. సుమారు రూ.3,500 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశామని, భారత్ నిర్మాణంలో ఇవి కీలక అడుగులని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

**800కు పైగా నౌకల నిర్మాణం**


జీఆర్ఎస్ఈ పనితీరును రక్షణ మంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. సంస్థ ఇప్పటివరకు 800కు పైగా నౌకలను నిర్మించిందని తెలిపారు. అధునాతన సముద్ర నౌకల తయారీలో దేశీయ సామర్థ్యాన్ని పెంచుతూ, విదేశీ వనరులపై ఆధారపడటాన్ని తగ్గించడంలో జీఆర్?ఎస్?ఈ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఇక్కడే ఏఎన్?ఎస్ ద్రోణగిరి వంటి యుద్ధ నౌకలు నిర్మించబడ్డాయని గుర్తుచేశారు. సవాళ్లను స్వీకరిస్తూ ముందుకు సాగుతున్న జీఆర్?ఎస్?ఈకి నవరత్న హోదా దక్కడం అభినందనీయమన్నారు. రక్షణ పరిశ్రమలో యంత్ర ఇండియా లిమిటెడ్ కూడా కీలక భాగస్వామిగా ఎదుగుతోందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. 2021 అక్టోబర్‌లో కార్యకలాపాలు ప్రారంభించినప్పటి నుంచి సంస్థ ఆర్థిక, నియంత్రణ పరంగా మంచి పనితీరును కొనసాగిస్తోందని పేర్కొన్నారు. ఈ ఐదు ప్రాజెక్టుల్లో మూడు జీఆర్?ఎస్?ఈకి సంబంధించినవి కాగా, మరో రెండు యంత్ర ఇండియా లిమిటెడ్‌కు చెందినవి. నౌకా నిర్మాణం, యుద్ధ నౌకల మరమ్మతులు, ఆధునికీకరణ వంటి కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు జీఆర్?ఎస్?ఈ చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో కోల్‌కతాలోని శ్యామ ప్రసాద్ ముఖర్జీ పోర్టుతో జీఆర్?ఎస్?ఈ రెండు చిన్న షిప్‌యార్డుల కోసం లీజు ఒప్పందాలు కుదుర్చుకుంది. హూగ్లీ నదికి ఇరువైపులా ఈ షిప్‌యార్డులు ఏర్పాటు కానున్నాయి. వీటితో పాటు రైచక్ ప్రాంతంలో నదీ తీరాన ఉన్న 32 ఎకరాల స్థలాన్ని కూడా జీఆర్?ఎస్?ఈ తన కార్యకలాపాల విస్తరణకు వినియోగించుకోనుంది. దీంతో యుద్ధ నౌకల నిర్మాణం, రీఫిట్ సామర్థ్యాలు మరింత పెరగనున్నాయి.

# 'డీలిమిటేషన్ బిల్లు కోసమే లోక్‌సభను ఇంకా కొనసాగిస్తున్నారా'

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసినప్పటికీ, లోక్‌సభను అధికారికంగా ముగించడంలో (ప్రొరోగేషన్) జరుగుతున్న అసాధారణ జాప్యంపై కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఆదివారం మోదీ సర్కార్?పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల ద్వారా నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లును ఆమోదింపజేసుకోవడానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రయత్నిస్తున్నారా అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.

"సాధారణంగా లోక్‌సభ నిరవధికంగా వాయిదా (అడ్జర్నమెంట్ సైన్ డై) పడిన రెండు నుంచి నాలుగు రోజుల్లోనే సభను అధికారికంగా ముగిస్తూ (ప్రొరోగేషన్) ఉత్తర్వులు వస్తాయి. కొన్ని సందర్భాల్లో వాయిదా పడిన రోజే ఈ ప్రక్రియ కూడా పూర్తవుతుంది. ఈ లోక్?సభ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడి 10 రోజులు గడుస్తున్నా, సభ ముగింపుపై ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం లేదు. గతంలో 2015 వర్షాకాల సమావేశాల ముగింపునకు 28 రోజులు, 2021లో 20 రోజులు పట్టిన మాట వాస్తవమే. కానీ అప్పట్లో దీని వెనుక ఎలాంటి దురుద్దేశపూర్వక వ్యూహాలు లేవు. మరి ఇప్పుడు జరుగుతున్న ఈ అసాధారణ ఆలస్యానికి కారణం ఏమిటి? ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి, డీలిమిటేషన్? బిల్లును ఆమోదింపజేసుకోవడానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రయత్నిస్తున్నారా? అందుకు కావాల్సిన 2/3 వంతు మెజారిటీ కోసం వెతుకుతున్నారా?"

**మహిళా రిజర్వేషన్‌తో ముడి!**



మహిళా రిజర్వేషన్‌తో ముడిపడి ఉన్న ఈ డీలిమిటేషన్? రాజ్యాంగ సవరణ బిల్లు, అంతకు ముందు జరిగిన బడ్జెట్ సమావేశాల్లో వీగిపోయింది. వాస్తవానికి ఈ బిల్లు ద్వారా లోక్?సభ స్థానాల సంఖ్యలను 850 వరకు పెంచాలని కేంద్రం భావించింది. కానీ 2/3 మెజారిటీ లేకపోవడంతో ఆ బిల్లుకు ఆమోదం లభించలేదు. అందుకే ఆ బిల్లును ఈసారి లోక్?సభలో ప్రవేశపెట్టేందుకు మోదీ సర్కార్ ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ విమర్శిస్తోంది. దీనిపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ బిల్లును పార్లమెంట్? ముందుకు మళ్లీ ఎప్పుడు తీసుకువస్తామనే దానిపై ప్రభుత్వం ఎలాంటి నిర్దిష్ట కాలపరిమితిని ఖరారు చేయలేదని పేర్కొన్నారు. "మేము ఈ డీలిమిటేషన్ బిల్లును తీసుకువస్తామని ఎప్పుడు చెప్పాం? అయితే మీడియాలో కొన్ని ఊహాగానాలు వచ్చిన మాట వాస్తవం. దీనిని ఎప్పుడు తీసుకురావాలనేది మా అధినాయకత్వం పూర్తిస్థాయిలో చర్చించిన తర్వాతే నిర్ణయిస్తుంది" అని స్పష్టం చేశారు. కాగా, కాంగ్రెస్ సహా పలు ప్రతిపక్ష పార్టీలు ఈ డీలిమిటేషన్? బిల్లును మహిళా రిజర్వేషన్లతో ముడిపెడుతున్నాయి. లోక్?సభలో ప్రస్తుతం ఉన్న స్థానాల పరిమితిలోనే మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. అంతేకాదు తృణమూల్? కాంగ్రెస్ (టీఎంసీ), శివసేన (యూబీటీ) లాంటి పార్టీల నుంచి ఎంపీలను, బీజేపీ తన అక్కున చేర్చుకుని డీలిమిటేషన్ బిల్లును ఎలాగైనా ఆమోదింపజేసుకోవడానికి ప్రయత్నిస్తోందని ఆరోపిస్తున్నాయి.

**మోదీ సర్కార్ ప్లాన్ ఇదేనా?**

కాగా, 2029 ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేస్తున్నట్లు సమాచారం. ఇందుకోసం డీలిమిటేషన్ బిల్లు ఆమోదం పొందాల్సి ఉంటుంది. గతంలో కూడా ఈ బిల్లుల ఆమోదం కోసం కేంద్రం ప్రయత్నాలు చేసినప్పటికీ అప్పట్లో తగినంత సంఖ్యాబలం లేకపోవడంతో ముందుకు సాగలేదు. కానీ ఈసారి ఎలాగైనా 2/3 మెజారిటీతో ఆ బిల్లును ఆమోదింపజేసుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. 2026 పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 20తో మొదలై, ఆగస్టు 13 వరకు కొనసాగాయి. ఆగస్టు 13 తర్వాత నిరవధికంగా వాయిదా (అడ్జర్నమెంట్ సైన్? డై) వాయిదా పడ్డాయి కానీ, అధికారికంగా ప్రొరోగేషన్ ముగియలేదు. దీనిపైనే కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పిస్తోంది.

# మళ్లీ దేశవ్యాప్త ఆందోళనకు సిద్ధం!

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై అసంతృప్తి వ్యక్తం కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)మరోసారి ఉద్యమ బాట పట్టేందుకు సిద్ధమవుతోంది. జులై 25న దేశవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనను విరమించినప్పటికీ, కేంద్రం నుంచి హామీల అమలుపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి సమాచారం అందలేదని పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలో సోమవారం జాతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించి తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించింది. జులై 25న ఆందోళన విరమించే సమయంలో కేంద్రం తమకు పలు హామీలు ఇచ్చిందని సీజేపీ తెలిపింది. వాటి అమలు విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అధికారికంగా తమకు తెలియజేయలేదని పేర్కొంది. ప్రభుత్వం ఇచ్చిన మాటను నమ్మి ఉద్యమాన్ని విరమించామని, తమ విశ్వాసాన్ని బలహీనతగా భావించొద్దని సీజేపీ హెచ్చరించింది. హామీల అమలుకు అవసరమైన అన్ని చర్యలను పరిశీలిస్తామని, అందులో మరోసారి శాంతియుత మరోసారి శాంతియుత దేశవ్యాప్త ఆందోళన చేపట్టే అవకాశమూ ఉందని స్పష్టం చేసింది. కేంద్రం ఇచ్చిన హామీలను ఆలస్యం చేయడం, వేరే అర్థం చెప్పడం లేదా విస్మరించడం వంటి చర్యలను సహించబోమని హెచ్చరించింది. అలా జరిగితే దేశ యువతకు చేసిన వాగ్దానానికి ద్రోహంగా భావిస్తామని స్పష్టం చేసింది.

**ఎఫ్ఐఆర్‌లపై సుప్రీంకోర్టులో విచారణ**

ఇటీవల ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు జోక్యం కూడా కీలకంగా మారింది. ఆగస్టు 18న దేశవ్యాప్తంగా విద్యార్థులు, ఆందోళనకారులపై నమోదైన ఎఫ్ఐఆర్‌ల సమగ్ర జాబితాను సమర్పించాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని కోరినట్లు సీజేపీ తెలిపింది. తమ ప్రకారం, సుప్రీంకోర్టు ఈ జాబితాను మూడుసార్లు కోరిందని, కేసులను కొట్టివేసేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద తన అధికారాలను వినియోగించే అంశాన్ని పరిశీలించేందుకు ఈ వివరాలు అవసరమని తెలిపింది. అయితే కోర్టు పదేపదే కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆ జాబితాను అందజేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వలేదని ఆరోపించింది.




**'యువతను మోసం చేస్తున్నారా?'**

సుప్రీంకోర్టు విచారణ అనంతరం సీజేపీ ప్రతినిధి సౌరవ్ దాస్, న్యాయ వ్యవహారాల విభాగం బాధ్యురాలు రత్నా సింగ్ ప్రభుత్వ వైఖరిపై ఆందోళన వ్యక్తం చేసినట్లు పార్టీ తెలిపింది. కేంద్రంతో చర్చల సందర్భంగా ఇచ్చిన హామీల ఆధారంగానే ఉద్యమాన్ని విరమించామని, ఇప్పుడు వాటి అమలులో జాప్యం జరుగుతుండటం యువతను మోసం చేసినట్లేనని వారు అభిప్రాయపడినట్లు పేర్కొంది. ముఖ్యంగా నిరసనలకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించడం, విద్యార్థులు లేదా శాంతియుత ఆందోళనకారులపై భవిష్యత్తులో శిక్షాత్మక చర్యలు తీసుకోకుండా హామీ ఇవ్వడం వంటి అంశాలపై స్పష్టత కావాలని సీజేపీ కోరుతోంది.

**నీట్ బాధిత కుటుంబాలకు పరిహారం**

సీజేపీ డిమాండ్లలో మరో కీలక అంశం నీట్? యూజీ వివాదం. పేపర్ లీక్ కారణంగా మేలో పరీక్ష రద్దు కావడం, దాని తర్వాత కొందరు అభ్యర్థులు ఆత్మహత్యలకు పాల్పడిన నేపథ్యంలో మృతుల కుటుంబాలకు పరిహారం అందించాలని పార్టీ డిమాండ్ చేసింది. ఈ అంశంపైనా కేంద్రం హామీ ఇచ్చిందని చెబుతోంది. అయితే పరిహారం, ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణ సహా లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం తమను అధికారికంగా సంప్రదించలేదని ఆరోపించింది. ఇక ఇటీవల నిరసనల సందర్భంగా పోలీసుల చర్యపై విచారణ జరిపేందుకు హైపవర్డ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నాట్లు సుప్రీకంకోర్టు పేర్కొంది. ఆ రోజు జరిగిన మార్చ్ ఫుటేజీని కమిటీ పరిశీలిస్తుందని తెలిపింది. అలాగే మహిళా ఆందోళనకారుల్ని లక్ష్యంగా చేసుకున్నారంటూ వచ్చిన ఆరోపణలపై కూడా దర్యాప్తు జరుగుతుందని వెల్లడించింది. ఈ ప్యానెల్‌లో మాజీ న్యాయమూర్తులు, సీబీఐ మాజీ డైరెక్టర్, రాష్ట్ర మాజీ డీజీపీ సభ్యులుగా ఉంటారని చెప్పింది.

## పార్లమెంట్ సమావేశాలు ముగియలేదు, వాయిదానే వేశారు

పార్లమెంటు ఉభయసభలు నిరవధికంగా వాయిదాపడి 10రోజులు దాటినా వర్షాకాల సమావేశాలను ప్రభుత్వం ఇంకా అధికారికంగా ముగించలేదు.లో క్సభ, రాజ్యసభ నిరవధికంగా వాయిదా పడి పది రోజులు గడిచినా, ఇప్పటివరకు సమావేశాల ప్రొరోగ్‌పై అధికారిక ప్రకటన వెలువడలేదు. రాష్ట్రపతి ఇంకా ఉత్తర్వులు జారీ చేయకపోవడంతో ఉత్కంఠ నెలకొంది. ఇలా చేయడం వెనక కేంద్ర ప్రభుత్వ వ్యూహం ఏమైనా ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ చట్టం అమలుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లును తీసుకొచ్చే అవకాశం ఉందనే ఊహాగానాలు మరోసారి ఊపందుకున్నాయి. పార్లమెంట్ సమావేశాలు నిరవధిక వాయిదా కావడం, 'ప్రొరోగ్' కావడం రెండూ వేర్వేరు. సభలను నిరవధికంగా వాయిదా వేయడాన్ని అడ్జర్న్‌మెంట్ సైన్ డై అంటారు. అయితే రాష్ట్రపతి అధికారికంగా సమావేశాన్ని ముగిస్తూ ప్రకటన జారీ చేసినప్పుడే ప్రొరోగేషన్ పూర్తవుతుంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం రాష్ట్రపతి, కేంద్ర ప్రభుత్వ సిఫార్సుతో పార్లమెంట్ సమావేశాలను పిలుస్తారు, ముగిస్తారు. సాధారణంగా ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడిన రెండు నుంచి నాలుగు రోజుల్లోనే ప్రొరోగేషన్ జరగుతుంది. ఉదాహరణకు ఈ ఏడాది బడ్జెట్ సమావేశాలు ఏప్రిల్ 18న ముగియగా, ఏప్రిల్ 20న ప్రొరోగేషన్ ఉత్తర్వులు జారీ చేశారు. కానీ వర్షాకాల సమావేశాల విషయంలో మాత్రం పది రోజులు గడిచినా ఆ ఉత్తర్వులు జారీ కాలేదు.

**కీలక బిల్లుపై కేంద్రం వ్యూహమా?**

ఈ ఆలస్యానికి కారణం ఏంటన్న దానిపై అధికారికంగా ఎలాంటి స్పష్టత లేకపోయినా, మహిళా రిజర్వేషన్‌కు సంబంధించిన చట్ట సవరణపై ఊహాగానాలు ఊపందుకున్నాయి. 2029 లోక్‌సభ ఎన్నికలకు ముందే మహిళా రిజర్వేషన్‌ను అమల్లోకి తీసుకురావడానికి అవసరమైన రాజ్యాంగ సవరణను కేంద్రం ముందుకు తీసుకురావచ్చనే ప్రచారం జరుగుతోంది. మహిళలకు లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే చట్టం ఇప్పటికే ఆమోదం పొందింది. అయితే జనగణన, నియోజకవర్గాల పునర్విభజన అనంతరం ఈ రిజర్వేషన్లను అమలు చేయాలని నిబంధనలు ఉన్నాయి. దీంతో డీలిమిటేషన్ అంశం కీలకంగా మారింది. బడ్జెట్ సమావేశాల సమయంలోనే దీనిపై చర్చ జరిగినప్పటికీ, అవసరమైన సంఖ్యాబలం సమకూరకపోవడంతో ప్రభుత్వం ముందుకు వెళ్లలేకపోయిందనే ప్రచారం జరిగింది.

**దక్షిణాది రాష్ట్రాల ఆందోళన**

జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేపడితే, జనాభా నియంత్రణలో ముందున్న దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభలో తమ ప్రాతినిధ్యాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని ఆయా రాష్ట్రాల రాజకీయ పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో దక్షిణాది రాష్ట్రాల అభ్యంతరాలను పరిష్కరించేందుకు కేంద్రం ఒక ప్రత్యామ్నాయ ఫార్ములాపై కసరత్తు చేస్తోందనే చర్చ సాగుతోంది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల మధ్య ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాల సంఖ్యను సమాన ప్రాతిపదికన సుమారు 50 శాతం పెంచే ప్రతిపాదనపై ఆలోచనలు జరుగుతున్నట్లు సమాచారం. అలా చేస్తే డీలిమిటేషన్ కారణంగా దక్షిణాది రాష్ట్రాల ప్రస్తుత ప్రాతినిధ్యం తగ్గకుండా, మొత్తం సీట్ల సంఖ్యను పెంచడం ద్వారా సమస్యను పరిష్కరించవచ్చని భావిస్తున్నట్లు చర్చ జరుగుతోంది.

**ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారా?**

స్వాతంత్ర్య దినోత్సవం తర్వాత ప్రభుత్వం రాజ్యాంగ సవరణ బిల్లును ముందుకు తెచ్చే అవకాశం ఉందనే ఊహాగానాలు గతంలోనే వినిపించాయి. ఇప్పుడు వర్షాకాల సమావేశాల ప్రొరోగేషన్ ఆలస్యం కావడం ఈ చర్చలకు మరింత ఊతమిస్తోంది. అయితే ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ప్రత్యేక సమావేశం నిర్వహణపై అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ, అవసరమైన సంఖ్యాబలం సమీకరించి కీలక బిల్లును ఆమోదింపజేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**కాంగ్రెస్ ప్రశ్నల వర్షం**

సెషన్ ప్రొరోగ్ కాకపోవడంపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. ప్రొరోగ్? ఉత్తర్వులు ఎందుకు జారీ చేయలేదంటూ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ప్రశ్నించారు. సాధారణంగా లోక్‌సభ నిరవధికంగా వాయిదా పడిన రెండు నుంచి నాలుగు రోజుల్లో ప్రొరోగేషన్ ప్రక్రియ పూర్తవుతుందని గుర్తుచేశారు. పది రోజులు గడిచినా ఇంకా ప్రొరోగేషన్‌పై సమాచారం లేకపోవడాన్ని ఆయన ప్రశ్నించారు. డీలిమిటేషన్‌తో ముడిపడిన రాజ్యాంగ సవరణ బిల్లును ప్రత్యేక సమావేశంలో ఆమోదించేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా అవసరమైన మూడింట రెండొంతుల మెజార్టీ కోసం ప్రయత్నిస్తున్నారా? అని ఆయన ప్రశ్నించారు. అయితే గతంలోనూ ప్రొరోగేషన్ ఆలస్యమైన సందర్భాలు ఉన్నాయని జైరాం రమేశ్ స్వయంగా పేర్కొన్నారు. 2015లో వర్షాకాల సమావేశాల అనంతరం 28 రోజులు, 2021లో 20 రోజుల వ్యవధి ఉన్న విషయాన్ని ప్రస్తావించారు. అయితే అప్పట్లో ప్రస్తుతం కనిపిస్తున్నట్లుగా ఎలాంటి రాజకీయ వ్యూహాలు లేవని ఆయన వ్యాఖ్యానించారు.

**విజయ్ వ్యాఖ్యలతో కొత్త చర్చ**

డీలిమిటేషన్ అంశంపై తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ చేసిన వ్యాఖ్యలు కూడా ఈ చర్చకు మరింత ప్రాధాన్యం తెచ్చాయి. ఆగస్టు 21న మహాబలిపురంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన దక్షిణ మండల మండలి సమావేశంలో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. జనాభా నియంత్రణలో విజయం సాధించిన కారణంగా ఏ రాష్ట్రానికీ పార్లమెంట్‌లో ప్రాతినిధ్య శాతం తగ్గకుండా కేంద్రం స్పష్టమైన చట్టపరమైన హామీ ఇవ్వాలని విజయ్ కోరారు. మరోవైపు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మాత్రం ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్య 543గానే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కనీసం వచ్చే 25 ఏళ్ల పాటు సీట్ల సంఖ్యను మార్చకూడదని కేంద్రాన్ని కోరారు. ఈ పరిణామాల నేపథ్యంలో పార్లమెంట్ సమావేశాల ప్రొరోగేషన్‌పై కేంద్రం ఎప్పుడు నిర్ణయం తీసుకుంటుంది? మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్‌పై ఏదైనా కొత్త ఫార్ములాను ముందుకు తెస్తుందా? ప్రత్యేక సమావేశానికి తెరలేపుతుందా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## చేదెక్కిన చక్కెర

**ముంబై :** దేశంలో పెరుగుతున్న చక్కెర ధరలను నియంత్రించడానికి, రాబోయే పండుగ సీజన్‌లో తగినంత లభ్యతను నిర్ధారించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక ముఖ్యమైన చర్యలు తీసుకుంది. ప్రభుత్వం ప్రకారం చక్కెర ధర జూలై 20న కిలోగ్రాముకు రూ..48.18 నుండి ఆగస్టు 20 నాటికి కిలోగ్రాముకు రూ.55.70కి పెరిగింది. ప్రభుత్వం మార్కెట్ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అనవసరమైన ధరల పెరుగుదల, నిల్వలు, కృత్రిమ కొరతలను నివారించడానికి చర్యలు తీసుకుంటోంది పండగల వేళ 10 లక్షల టన్నుల చక్కెర దిగుమతికి అనుతించింది కేంద్రం. చక్కెర వ్యాపారులకు 400 టన్నుల స్టాక్ లిమిట్‌ను విధించింది. అయితే చక్కెర నిల్వలపై కేంద్రం కఠినంగా వ్యవహరిస్తోంది. ఇటీవలి చక్కెర ధరల పెరుగుదలకు ఇథనాల్ ఉత్పత్తిని నిందించడం సరికాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇథనాల్ కోసం మళ్లించే చక్కెర వాటా 2022-23లో సుమారు 12% నుండి 2025-26 నాటికి సుమారు 9%కి తగ్గుతుంది. అంతేకాకుండా, దేశంలో ఉత్పత్తి అయ్యే ఇథనాల్‌లో సుమారు ముప్పావు వంతు ఇప్పుడు ధాన్యాల నుండి, ప్రధానంగా మొక్కజొన్న నుండి ఉత్పత్తి అవుతోంది.ప్రస్తుత చక్కెర ధరల పెరుగుదలకు అనేక కారణాలు ఉన్నాయని ప్రభుత్వం చెబుతోంది. వాటిలో ఊహించిన దానికంటే తక్కువ దేశీయ చక్కెర ఉత్పత్తి, పండుగ సీజన్‌కు ముందు పెరిగిన డిమాండ్, చెరకు పంటకు వాతావరణం వల్ల కలిగిన నష్టం, ప్రపంచవ్యాప్తంగా చక్కెర సరఫరా కొరత, పరిశ్రమలోని కొన్ని వర్గాలలో ఊహాగానాలు, నిల్వలు వంటివి ఉన్నాయి.చెరకు పండించే రాష్ట్రాలు మొదట్లో అంచనా వేసిన సుమారు 343 లక్షల మెట్రిక్ టన్నులతో పోలిస్తే, ప్రస్తుత సీజన్‌లో చక్కెర ఉత్పత్తి సుమారు 306 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంటుందని అంచనా వేసింది. చెరకు పంటలో రెడ్ రాట్, టాప్ బోరర్ తెగుళ్లు, అలాగే అధిక వర్షపాతం వల్ల ఏర్పడిన నీటి నిల్వ కారణంగా ఉత్పత్తి దెబ్బతింది.అంచనా వేసిన దానికంటే ఉత్పత్తి తక్కువగా ఉన్నప్పటికీ, అక్టోబర్‌లో కొత్త క్రషింగ్ సీజన్ ప్రారంభమయ్యే వరకు దేశీయ అవసరాలను తీర్చడానికి దేశంలో తగినంత చక్కెర నిల్వలు అందుబాటులో ఉన్నాయి .ప్రపంచవ్యాప్తంగా కూడా చక్కెర ధరలు పెరుగుతున్నాయి. చక్కెర సరఫరా కొరత అనేది ప్రపంచవ్యాప్త పరిణామం, ఇది భారతదేశానికే పరిమితం కాదు. 2026-27 సంవత్సరానికి ప్రపంచ చక్కెర కొరత సుమారు 33 లక్షల మెట్రిక్ టన్నులుగా అంచనా వేయగా, వాతావరణ పరిస్థితులపై ఆందోళనలు ప్రపంచ దృక్పథాన్ని మరింతగా ప్రభావితం చేశాయి.

# కేసు నుంచి తప్పించండి ‘ఎంతైనా ఇస్తాం’!

-మొదటిపేజీ తరువాయి

బయటికి పొక్కనివ్వకుండా గోప్యంగా ఉంచారు. ఇందులో భాగంగానే నిందితుడు సంజూష్ స్థానంలో మరొక ప్రైవేట్ డ్రైవర్‌ను పెట్టేందుకు ప్రయత్నాలు జరిగాయి. అయితే అప్పటికే ఘటనాస్థలిలో స్థానికులు ఫోన్‌లో రికార్డ్ చేసిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం కావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వెంటనే ఈనెల 21న మీడియాకు లీకులు ఇచ్చారు. అందుకే అతివేగం, నిర్లక్ష్యంగా కారు నడిపి రోడ్డు దాటుతున్న పాదచారి భారతీ మృతికి కారణమైన తీవ్రమైన రోడ్డు ప్రమాదంలో కూడా పోలీసులు తూతూమంత్రంగా కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారు. నిందితుడు సంజూష్‌ను వెంటనే అరెస్ట్ చేయకుండా, నోటీసులతో సరిపెట్టేశారు. స్టేషన్ బెయిల్ ఇచ్చి వదిలేశారు. కేవలం బీఎన్ఎస్ 106(1) కింద అనుకూల సెక్షన్ నమోదు చేశారు. కారుతో ఢీకొట్టి మరణానికి కారణమైన కేసులో మోటారు వాహన చట్టం కింద కేసులు నమోదు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

### పోలీసు బాస్ సీరియస్

ఆర్థిక, రాజకీయ పలుకుబడి ఉన్న లింగమనేని రమేష్ కుమారుడు కావడంతోనే సంజూష్‌పై అనుకూల సెక్షన్లు నమోదు చేశారంటూ పోలీసులపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దీంతో ఈ వ్యవహారాన్ని రాష్ట్ర పోలీసు బాస్ సీరియస్‌గా తీసుకున్నారు. శనివారం మాదాపూర్ పీఎస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ), దర్యాప్తు అధికారి ఎస్ఐను కార్యాలయానికి పిలిపించుకొని కేసు నమోదు, దర్యాప్తు తీరు తదితరాలపై సమగ్ర వివరాలను సేకరించినట్లు తెలిసింది. కారు వేగం, తీవ్రమైన గాయాలతో భారతీ మృతి చెందిన తీరు తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని ఎలాంటి సెక్షన్లు జోడించాలో తెలియదా? లేదా ఎవరి ఒత్తిడి, ప్రలోభాల వల్ల అనుకూల సెక్షన్లు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

### రెట్టింపు వేగంతో ఢీ కొట్టి..

ఇప్పటికే జిల్లా రవాణా అధికారి (డీటీఓ) ఘటనాస్థలిని సందర్శించారు. నిందితుడు లింగమనేని సంజూష్ నడిపిన ఆస్టన్ మార్టిన్ లగ్జరీ స్పోర్ట్స్ కారు (టీజీ09 జీ0666)ను స్వాధీనం చేసుకొని వాహన తనిఖీని పూర్తి చేశారు. రోడ్డు దాటుతున్న భారతీని కారు ఎడమ వైపు బలంగా తాకడంతో ఆమెకు తల, శరీర భాగాలకు తీవ్రమైన గాయాలయ్యాయని, అలాగే కారు ఎడమ వైపు బాగా డ్యామేజ్ అయినట్లు



గుర్తించారు. భారతీని ఢీకొట్టిన తర్వాత కారును పక్కన నిలిపి, ఆపేయడంతో కారు వేగం స్పీడోమీటర్‌లో నమోదు కాలేదు. అలాగే ఘటనాస్థలం వద్ద ఎలాంటి సీసీటీవీ కెమెరాలు గానీ స్పీడో మీటర్లు గానీ లేకపోవడంతో కారు వేగాన్ని అధికారులు అంచనా వేయలేకపోయారు. అయితే మృతిరాలి తలకు, శరీర భాగాలకు తగిలిన గాయాలను బట్టి కారు 80 కిలోమీటర్ల వేగంతో ఉండొచ్చని ప్రాథమికంగా నిర్ధారించారు. ఇనార్బిట్ మాల్ వంటి రద్దీగా ఉండే నగర రోడ్లపై కార్ల సగటు నిర్దేశిత వేగం 40 కి.మీ.గా ఉండాలి. కానీ, సంజూష్ హైఎండ్ స్పోర్ట్స్ కారుతో మిట్ట మధ్యాహ్నం, బిజీ రోడ్డులో రెట్టింపు వేగంతో కారు నడపడం తీవ్రమైన నేరం కిందకి వస్తుంది. కారు చెట్టు, డివైడర్ వంటి బలమైన వాటికి ఢీకొడితే కారులోని బెలూన్స్ తెరుచుకునే అవకాశం ఉంటుందని పోలీసులు చెబుతున్నారు.

### కొత్త సెక్షన్ల జోడింపు

కారు నడిపిన లింగమనేని సంజూష్ ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ సమర్పించాలని పోలీసులను డీటీఓ కోరారు. సోమవారం చేతిరాతతో రాసిన సమగ్ర నివేదిక కాపీని దర్యాప్తు అధికారికి అప్పగిస్తామని సంబంధిత అధికారి ‘సాక్షి’కి తెలిపారు. అనంతరం మోటారు వాహన తనిఖీ (ఎంవీఐ) నివేదిక పరిశీలన తర్వాత సంజూష్‌పై కొత్త సెక్షన్లు జోడించే అవకాశం ఉందని ఓ ఉన్నతాధికారి చెప్పారు. ఘటన తీవ్రత దృష్ట్యా బీఎన్ఎస్‌తోపాటు మోటారు వాహన చట్టం కింద కూడా కేసు నమోదు చేసే అవకాశం ఉందని చెప్పారు.

### సులువుగా బెయిల్ వచ్చేలా కేసు

నిందితుడు సంజూష్‌పై మాదాపూర్ పోలీసులు కేవలం బీఎన్ఎస్ 106 (1) సెక్షన్ కింద మాత్రమే కేసు నమోదు చేశారు. అంటే అజాగ్రత్త లేదా నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల జరిగిన సాధారణ ప్రమాదంగా దీన్ని పరిగణిస్తారు. ఇది పూర్తిగా బెయిలబుల్ నేరం. దీని కింద గరిష్టంగా ఐదేళ్లలోపు శిక్ష పడే అవకాశం ఉన్నప్పటికీ.. నిందితుడికి పోలీస్ స్టేషన్ నుంచి లేదా కోర్టుకు వెళ్లిన వెంటనే సులువుగా బెయిల్ లభిస్తుంది. అయితే హైస్పీడ్ కారును బిజీ పబ్లిక్ ఏరియాలో నడుపుతున్నప్పుడు దాని వల్ల ఎదుటివారి ప్రాణాలు పోతాయని తెలిసి కూడా నిర్లక్ష్యంగా వాహనం నడిపినట్టు ఆధారాలు ఉంటే బీఎన్ఎస్ 105 సెక్షన్‌ను ఎఫ్ఐఆర్‌లో చేర్చాలి. ఈ సెక్షన్ కింద (మరణం సంభవించే అవకాశం ఉందని తెలిసి చేసిన చర్య అయితే..) పదేళ్ల వరకు జైలు, జరిమానా కూడా విధించే అవకాశం ఉంటుంది. మోటార్ వాహన చట్టం 184 సెక్షన్ చేర్చడం కూడా కీలకమే. ఈ సెక్షన్ ప్రకారం ప్రజలకు ప్రమాదకరంగా ఉండే వేగంతో లేదా డేంజరస్ డ్రైవింగ్‌గా పరిగణిస్తారు. కానీ ఈ సెక్షన్‌ను ఎఫ్ఐఆర్‌లో నమోదుచేయలేదు.

# లోకల్ పోల్స్ కోసం జనసేన ప్లాన్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పార్టీ నాయకత్వానికి, ఎమ్మెల్యేలకు అత్యంత స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన జనసేన లెజిస్లేటివ్ పార్టీ సమావేశంలో పాల్గొన్న ఆయన, స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కీలక వ్యాఖ్యలు చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో 21 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైన వ్యూహం కేవలం ఆ ఎన్నికలకే వర్తిస్తుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో మాత్రం అదే ఫార్ములా ఉండబోదని తేల్చిచెప్పారు. ప్రాంతాలవారీ రాజకీయ, సామాజిక సమీకరణాల ఆధారంగా జనసేన వ్యూహం స్వతంత్రంగా, ప్రభావశీలంగా ఉంటుందని స్పష్టం చేశారు.ఐదేళ్ల పాటు పార్టీ కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన జనసైనికులు, వీర మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడేలా రాబోయే స్థానిక ఎన్నికల్లో అడుగులు వేయాలని పవన్ పిలుపునిచ్చారు. 2021 స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అరాచకాలను ఎదిరించి జనసేన కార్యకర్తలు ధైర్యంగా నిలబడ్డ విషయాన్ని, అలాగే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి చారిత్రాత్మక విజయానికి క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు చేసిన అసమాన కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. పార్టీ కోసం నిలబడిన ప్రతి కార్యకర్త రాజకీయ బలోపేతమే లక్ష్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేనకు మెరుగైన అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.స్థానిక ఎన్నికల విధివిధానాల రూపకల్పన కోసం 9 నుంచి 11 మంది ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు అధినేత ప్రకటించారు. నియోజకవర్గాల వారీగా క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసి, జనసేన పోటీ చేయడానికి తగిన స్థానాలు, పట్టున్న ప్రాంతాలను గుర్తించి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఎమ్మెల్యేలను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో జనసేన శ్రేణుల మనోభావాలు, స్థానిక రాజకీయ వాతావరణాన్ని పరిగణనలోకి తీసుకున్న తర్వాతే సీట్ల కేటాయింపు, అభ్యర్థుల ఎంపికపై నిర్ణయాలు ఉంటాయని తెలిపారు.ఇదే సమయంలో కొన్ని ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో కూటమి ధర్మానికి భిన్నంగా జరుగుతున్న పరిణామాలు, జనసేన శ్రేణుల అసంతృప్తిపై సమావేశంలో ఎమ్మెల్యేలు పార్టీ చీఫ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పవన్.. కార్యకర్తల మనోభావాలు, అభిప్రాయాలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. కూటమి ఐక్యతను కాపాడుకుంటూనే, జనసేన బలం ఉన్న ప్రతిచోటా గౌరవప్రదమైన ప్రాతినిధ్యం దక్కేలా చూస్తామని, రాబోయే



స్థానిక ఎన్నికల్లో జనసేన తన సత్తా చాటుతుందని పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపారు.

జనసేన కేడర లో కొత్త జోష్

జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ పెట్టారు. ఈసారి రాజీ పడకూడదని నిర్ణయించుకున్నట్లు ఆయన మాటలను బట్టి తెలుస్తోంది. కూటమిలో పొత్తుకు భంగం కలగకుండా, తమకు నష్టం జరగకుండా స్థానాలను తీసుకోవాలని పవన్ కల్యాణ్ నిర్ణయించుకున్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. ఇదే అభిప్రాయాన్ని త్వరలో చంద్రబాబు నాయుడు ముందు కూడా ఉంచనున్నారు. శాసనసభ ఎన్నికల తరహాలో తమ పార్టీకి తక్కువ స్థానాలు ఇవ్వాలన్న ఆలోచన ఉంటే వాటిని సరిచేసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించనున్నారు. ఈ మేరకు జనసేన పార్టీ ఎమ్మెల్యేలకు పవన్ కల్యాణ్ స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. 21 స్థానాల్లో పోటీ చేయడం అనేది అప్పటి పరిస్థితుల వరకే.. స్థానిక సంస్థల ఎన్నికల్లో సార్వత్రిక ఎన్నికల వ్యూహం వర్తించదు.. జనసైనికులు, వీర మహిళల ఆత్మగౌరవం కాపాడుతామని పవన్ కల్యాణ్ అనడం చర్చనీయాంశమైంది.. త్వరలోనే కమిటీలను నియమించి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని కూడా పవన్ నిర్ణయించారు. జనసేన శాసనసభ పక్ష సమావేశంలో పవన్ కల్యాణ్ ఈ వ్యాఖ్యలు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై లోతుగా చర్చించామని పవన్ కల్యాణ్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసైనికుల పోరాట స్ఫూర్తిని కొనసాగించేలా, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా ముందుకు తీసుకువెళ్తామని పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేలకు చెప్పారు. నేడు కేరళం కు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెళ్లనున్నారు. నేటి నుంచి 20 రోజులపాటు కేరళంలోని ప్రకృతి వైద్య చికిత్సా కేంద్రంలో ఉండనున్న పవన్ చికిత్స చేయించుకోనున్నారు. తరచూ అనారోగ్యానికి గురవుతున్న పవన్ కల్యాణ్ 20 రోజుల పాటు వైద్య శిబిరంలో పవన్ కల్యాణ్ చికిత్సను చేయించుకోనున్నారు. కేరళం నుంచి వచ్చిన వెంటనే చంద్రబాబుతో సమావేశమై స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై చర్చించనున్నారు. జనసేనకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ముప్పయి శాతం స్థానాలను దక్కేలా అవసరమైతే టీడీపీ పై వత్తిడి తేవాలని కూడా నిర్ణయించుకున్నారు. గత కొంతకాలంగా పవన్ కల్యాణ్ ముఖ్యమైన సమావేశాలకు దూరంగా ఉంటున్నారు. రాజధాని అమరావతిలో సీడ్ యాక్సెస్ ప్రారంభోత్సవానికి రాలేదు. మంత్రి వర్గ సమావేశానికి రాలేదు. అసెంబ్లీ సమావేశాలకు చివరి రోజు హాజరై తన శాఖకు చెందిన బిల్లులు సభలో ప్రవేశ పెట్టి వెళ్లిపోయారు. టచ్ మి నాట్ గా ఉండటానికి తన అసంతృప్తి టీడీపీ నాయకత్వానికి తెలియజేయడానికేనని అంటున్నారు. మరి పవన్ కల్యాణ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్ని సీట్లు సాధిస్తారన్నది చూడాల్సి ఉంది.

## శ్రావణమాసంతో పూజ వస్తువుల ధర రెట్టింపు

**విజయవాడ :** శ్రావణ మాసం వచ్చిందంటే ప్రతి ఇల్లూ కళకళలాడిపోతుంది. పూజలు, వ్రతాలతో లక్ష్మీ కళ ఉట్టిపడుతుంది.హిందువులకు శ్రావణ మాసం వచ్చిందంటే పండగ వాతావరణమే. మహిళలు తాము ముస్తాబవ్వడమే కాకుండా ఇంటిని కూడా చూడచక్కని విధంగా అలంకరిస్తారు. దాంతో ప్రతి శుభకార్యంలో తప్పక కావాల్సిన తమలపాకు ధరకు రెక్కలు వచ్చాయి. ప్రతీ తాంబూలంలోనూ తమలపాకే ముఖ్యం. తమలపాకు లేనిదే ఏ శుభకార్యం కూడా జరగదు. దాంతో తమలపాకుతో పాటు అరటిపళ్లు, కొబ్బరి కాయలు, పూల రేట్లకు రెక్కలు వచ్చాయి.రాష్ట్రంలో ఎక్కువగా ఉన్న చింతలపూడి, మాచవరం, ములుకుదురు ప్రాంతాల్లో తమలపాకు తోటలు ఉన్నాయి. రైతు వద్ద తక్కువకే కొనుగోలు చేస్తున్న వ్యాపారులు.. తమ కొట్లల్లో మాత్రం భారీగా అమ్మేస్తున్నారు. ఎందుకంటే పండగ సీజన్‌లో తమలపాకుకు ఉన్న డిమాండ్ అలాంటిది. రైతు వద్ద 150 ఆకుల కట్టను రూ. 16కు కొనుగోలు చేస్తున్న వ్యాపారులు.. విడిగా ప్రజలకు మాత్రం ఒక్కొక్కటి రూపాయి చొప్పున విక్రయిస్తున్నారు. మంగళగిరి ప్రాంతంలో అయితే 30 ఆకులను రూ. 50 వరకు వసూలు చేస్తున్నారు.తమలపాకుతో పాటు కొబ్బరి కాయలు కూడా భారీగా పెరిగాయి. శ్రావణ మాసానికి ముందు కొబ్బరి కాయ సైజును బట్టి రూ. 15 నుంచి రూ. 35 మధ్య అమ్మేవారు. ప్రస్తుతం మీడియం సైజు కాయ ధరే రూ. 50 ఉంది. అరటి పళ్లు కూడా గతంలో డజను రూ. 40 నుంచి రూ. 60 వరకు అమ్మేవారు. ఇప్పుడు అదే అరటి కాయ ప్రాంతాన్ని బట్టి పెరిగిపోయింది. యావరేజ్‌గా రూ. 80 నుంచి రూ. 100 వరకు అమ్మేస్తున్నారు.వర్షాభావ పరిస్థితుల్లో పూలకు మంచి డిమాండ్ పెరిగింది. వర్షాలు సరిగా లేకపోవడంతో కాల్వల కింద, బోర్ల కింద పండిస్తూ భారీ లాభాలు ఆర్జిస్తున్నారు. గతంలో రూ. 200 లోపే ఉండే చిట్టి గులాబీలు ఇప్పుడు రూ. 350 నుంచి రూ. 400 వరకు అమ్ముతున్నారు. చామంతులు రూ. 150 ఉంటే ఇప్పుడు రూ. 350 పెరిగింది. బంతి పూలు కిలో రూ. 30 ఉంటే రూ. 70కి పెరిగాయి.

## విశాఖ వేదికగా ‘బ్రిక్స్’ క్రీడా తీర్మానం..

-మొదటిపేజీ తరువాయి

మాండవీయ వివరించారు. క్రీడా వస్తువుల తయారీని బలోపేతం చేయడానికి భారత్ చేస్తున్న కృషిని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. “మేక్ ఇన్ ఇండియా, ప్లే ఇన్ ఇండియా, గ్రో విత్ ఇండియా” నినాదంతో ప్రపంచ తయారీదారులు, టెక్నాలజీ కంపెనీలు, పెట్టుబడిదారులను భారత్‌కు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో భారత్ మూడు కీలక కార్యక్రమాలను ప్రతిపాదించగా, వాటికి సభ్య దేశాల నుంచి విస్తృత మద్దతు లభించింది.

1. వర్కింగ్ గ్రూప్: క్రీడా విజ్ఞానం, అథ్లెట్ల ప్రదర్శన, పాలన, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ఆవిష్కరణలలో సహకారాన్ని పెంచేందుకు ఒక వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేయనున్నారు.
2. క్రీడా వస్తువుల తయారీ సదస్సు: క్రీడా వస్తువుల తయారీ, టెక్నాలజీ, వాణిజ్యం వంటి అంశాలపై 2026 నవంబర్‌లో రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో తొలి సదస్సు నిర్వహించాలని ప్రతిపాదించారు.
3. సాంప్రదాయ క్రీడల ప్రదర్శన: బ్రిక్స్ దేశాల సాంప్రదాయ, దేశీయ క్రీడలను ప్రదర్శించేందుకు అక్టోబర్ 12, 13 తేదీల్లో అహ్మదాబాద్‌లో ప్రత్యేక కార్యక్రమం జరపాలని నిర్ణయించారు.

అంతకుముందు, మంత్రులు, ప్రతినిధులు విశాఖలో జరిగిన ‘ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్’ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన బ్రిక్స్ ఫ్రెండ్‌షిప్ సైక్లింగ్ ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలి పట్ల బ్రిక్స్ దేశాల ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబించింది. భారత్ అధ్యక్షతన క్రీడారంగంలో సాధించిన పురోగతిని సభ్య దేశాలు స్వాగతించాయి.

## ప్రభుత్వ పాఠశాలలపై కూటమిది అబద్ధాల ప్రచారం

-మొదటిపేజీ తరువాయి

విద్యార్థుల సంఖ్య పెరగాలి కదా? అని ప్రశ్నించారు. కానీ, యూడైస్ గణాంకాల ప్రకారం 2023-24 విద్యా సంవత్సరంతో పోలిస్తే, 2025-26 నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 40,50,116 నుంచి 34,93,450కి పడిపోయిందని, అంటే ఏకంగా 5,56,666 మంది విద్యార్థులు తగ్గిపోయారని జగన్ పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 45,53,380 నుంచి 48,40,296కు పెరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల సంఖ్య కూడా 45 వేల నుంచి 44,222కు తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీకి నారాయణ, శ్రీచైతన్య వంటి కార్పొరేట్ విద్యా సంస్థలతో ఉన్న సంబంధాల కారణంగానే, ప్రభుత్వ విద్యా వ్యవస్థను ఉద్దేశపూర్వకంగా బలహీనపరుస్తున్నారని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. తద్వారా ప్రైవేటు సంస్థలకు లబ్ధి చేకూర్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం బాటలు వేస్తోందని అనుమానం వ్యక్తం చేశారు. తమ హయాంలో విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చామని జగన్ గుర్తుచేశారు. ‘మనబడి నాడు-నేడు’ కింద రూ.8,524 కోట్లతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించామని, విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, స్మార్ట్ టీవీలు ఏర్పాటు చేశామని వివరించారు. ఆంగ్ల మాధ్యమాన్ని ప్రోత్సహిస్తూ టోఫెల్ వంటి అంతర్జాతీయ స్థాయి శిక్షణకు సైతం శ్రీకారం చుట్టామని తెలిపారు. కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ విద్యారంగం తిరోగమనంలో పయనిస్తుండటం ఆందోళనకరమని జగన్ అన్నారు. ప్రభుత్వ ప్రచారంలోని డొల్లతనాన్ని ఈ లెక్కలే బయటపెడుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

## ఏపీ లిక్కర్ రవాణా స్కాం
## మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అరెస్ట్

-మొదటిపేజీ తరువాయి

సర్వోన్నత న్యాయస్థానం, ఈ స్కామ్ విలువ రూ.350 కోట్లకు పైగా ఉందని వ్యాఖ్యానిస్తూ, కస్టోడియల్ విచారణ అవసరమని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే ఈడీ అధికారులు కారుమూరిని అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది.

### ఏమిటీ మద్యం స్కామ్?

గత ప్రభుత్వ హయాంలో ఏపీలో మద్యం రవాణా టెండర్ల ప్రక్రియలో భారీగా అవకతవకలు జరిగాయన్నది ప్రధాన ఆరోపణ. టెండర్ నిబంధనలను ఉద్దేశపూర్వకంగా మార్చి, సిగ్మా సప్లై చైన్ సొల్యూషన్స్, ప్రసాద్ ట్రాన్స్‌పోర్ట్స్ వంటి సంస్థలకు అనుకూలంగా వ్యవహరించారని ఈడీ తన దర్యాప్తులో గుర్తించింది. మార్కెట్ రేట్ల కన్నా ఎక్కువ ధరకు కాంట్రాక్టులు కట్టబెట్టడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ.195.33 కోట్ల నష్టం వాటిల్లినట్లు ఏపీ సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ విచారణ కొనసాగిస్తోంది. ఈ మొత్తం వ్యవహారంలో రాజ్ కెసిరెడ్డి, అప్పటి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి కీలకపాత్ర పోషించినట్లు ఈడీ ఆరోపిస్తోంది. ఈ సిండికేట్‌లో మాజీ మంత్రి కారుమూరి, ఆయన కుమారుడు సునీల్ కుమార్‌కు కూడా వాటా ఉందని, వారి కుటుంబానికి సుమారు రూ.10 కోట్లకు పైగా ముడుపులు అందినట్లు దర్యాప్తు సంస్థ అనుమానిస్తోంది. ఈ కేసులో భాగంగా జూన్ నెలలో ఈడీ విస్తృతంగా తనిఖీలు చేపట్టింది. మొదట రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డిలను అరెస్ట్ చేసింది. అనంతరం కారుమూరి నాగేశ్వరరావు కుమారుడు సునీల్ కుమార్‌ను కూడా అదుపులోకి తీసుకుంది. ఇప్పుడు మాజీ మంత్రి కారుమూరిని కూడా అరెస్ట్ చేయడంతో ఈ కేసు దర్యాప్తు మరింత వేగవంతం కానుంది.

## తిరుమల అడవుల్లో రోబోట్ నిఘా

**తిరుపతి :** తిరుమల కొండల్లో భక్తుల భద్రతకు మరింత ప్రాధాన్యం ఇస్తూ టీటీడీ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటోంది. అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణుల కదలికలను ముందుగానే గుర్తించి, ప్రమాదం ఏర్పడే అవకాశాలను తగ్గించేందుకు ఆధునిక రోబోట్‌ను ఉపయోగించే అవకాశాలను పరిశీలిస్తోంది. ముఖ్యంగా మనుషులు వెళ్లడం కష్టంగా ఉండే ప్రాంతాల్లో ఈ పరికరం ద్వారా నిఘా పెట్టడం వల్ల అటవీ, భద్రతా సిబ్బందికి ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి పద్మావతి అతిథిగృహం వద్ద రోబోట్ డాగ్ పనితీరును పరిశీలించారు. సంబంధిత అధికారులతో కలిసి దాని సామర్థ్యాలను తెలుసుకున్నారు. అడవుల్లో చిరుతలు, ఇతర జంతువుల సంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో దీనిని ఎలా వినియోగించవచ్చనే అంశంపై వివరాలు సేకరించారు. భక్తులు ప్రయాణించే మార్గాలకు సమీపంలో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ఇది ఎంతవరకు సహాయపడుతుందనే దానిపై కూడా చర్చించారు.ఈ నాలుగు కాళ్ల రోబోట్‌లో అనేక ఆధునిక పరికరాలు ఉన్నాయి. సాధారణ కెమెరాతో పాటు థర్మల్ ఇమేజింగ్ కెమెరా, 360 డిగ్రీల లైడార్, వివిధ రకాల సెన్సార్లు ఇందులో అమర్చారు. కృత్రిమ మేధ సాంకేతికతను కూడా ఉపయోగిస్తున్నారు. దీంతో వెలుతురు తక్కువగా ఉన్న సమయంలోనూ పరిసరాలను పరిశీలించే అవకాశం ఉంటుంది. పొగమంచు లేదా చీకటి వంటి పరిస్థితుల్లో కూడా కదులుతున్న జీవులు, మనుషులు, వాహనాలను గుర్తించేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుంది.రోబోట్ సేకరించే సమాచారాన్ని కృత్రిమ మేధ ద్వారా విశ్లేషించి వివిధ వస్తువులు, జీవులను ప్రత్యేకంగా గుర్తించేలా రూపొందించారు. ఉదాహరణకు పెద్ద జంతువు కనిపిస్తే దాన్ని మనిషి లేదా వాహనంతో కలిపి చూడకుండా ప్రత్యేకంగా గుర్తించే సామర్థ్యం ఉంటుంది. ప్రమాదకరమైన ప్రాంతంలో వన్యప్రాణి కదలిక గుర్తించినప్పుడు దాని స్థానాన్ని ఆధారంగా చేసుకుని సంబంధిత సిబ్బందికి హెచ్చరికలు పంపే విధానాన్ని కూడా పరిశీలిస్తున్నారు.అలిపిరి నుంచి తిరుమలకు వెళ్లే కాలిబాటకు ఆనుకుని ఉన్న అటవీ ప్రాంతాల్లో ఈ సాంకేతికత ప్రత్యేకంగా ఉపయోగపడే అవకాశం ఉంది. ఈ మార్గంలో భక్తుల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో వన్యప్రాణుల సంచారంపై ముందస్తు సమాచారం ఉంటే అప్రమత్త చర్యలు తీసుకోవచ్చు. అవసరమైతే భక్తులను సురక్షిత ప్రాంతాలకు మళ్లించడం, గస్తీ బృందాలను వెంటనే పంపడం వంటి చర్యలకు అవకాశం ఉంటుంది.అంతేకాకుండా రోబోట్ ద్వారా లభించే వీడియోలు, థర్మల్ దృశ్యాలు, ఇతర సమాచారాన్ని భద్రపరచి విశ్లేషిస్తే వన్యప్రాణులు ఏ ప్రాంతాల్లో, ఏ సమయాల్లో ఎక్కువగా సంచరిస్తున్నాయో తెలుసుకోవచ్చు. ఈ వివరాల ఆధారంగా అటవీ, విజిలెన్స్, భద్రతా విభాగాలు తమ గస్తీని మరింత సమర్థంగా నిర్వహించగలవు. భక్తుల రక్షణతో పాటు సిబ్బంది ప్రాణాలకు ప్రమాదం తగ్గించడం కూడా ఈ విధానం ద్వారా సాధ్యమవుతుందని అధికారులు భావిస్తున్నారు.తిరుమల వంటి సున్నితమైన అటవీ ప్రాంతంలో సంప్రదాయ నిఘాకు ఆధునిక సాంకేతికతను జోడించడం ద్వారా భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా టీటీడీ ముందడుగు వేస్తోంది. ఈ ప్రయోగం విజయవంతమైతే భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో ఇలాంటి రోబోటిక్ నిఘా వ్యవస్థలను వినియోగించే అవకాశం ఉంది.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం ధర్నా

### -24న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను విజయవంతం చేయండి



**ఆగస్టు 23 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** దశాబ్దాలకాలంగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు.ఆదివారం నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందున్న ఫాదర్ విన్సెంట్ పెర్రర్ విగ్రహం ముందు ప్రజా సమస్యలు పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఫైట్ ఫర్ రైట్స్ ఆధ్వర్యంలో ఈనెల 24న తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని పోస్టర్లు ను సాకే హరి విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. జిల్లా నలమూలాల నుండి వివిధ రకాల సమస్యలతో కార్యాలయాలు చుట్టూ తిరిగిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. పీజీఆర్ఎస్ లో సమస్యలు పరిష్కారం అవుతాయని గంపెడు ఆశతో ప్రతి వారం వందలాది మంది అర్జీదారులు వచ్చి జిల్లా కలెక్టర్ కు మొరపెట్టుకున్న ప్రయోజనం లేకుండా పోతుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చే అర్జీదారుల పట్ల అధికారుల నిర్లక్ష్యం బహిరంగంగా కనిపిస్తోందన్నారు. ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేలో ప్రజల మధ్య గొడవలు గందరగోళాలు సృష్టిస్తూ అనేక ఇబ్బందులకు గురి చేయడం ఏమిటన్నారు. అధికారులు మారుతున్నారే తప్ప ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందుతున్నట్లు తెలుస్తోందన్నారు. కార్యక్రమంలో ఫైట్ ఫర్ రైట్స్ వ్యవస్థాపకులు కే పి రాజు, పూసల సంఘం జిల్లా అధ్యక్షులు పూసల హనుమంతు, ఎమ్మార్పీఎస్ నాయకులు చెయ్యేడు నారాయణ స్వామి, రామక్రిష్ణ, జేఏసీ నాయకులు ఈశ్వరయ్య,బాబు,గణేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## వేడంగిలో పోలింగ్ బూత్ స్పెషల్ క్యాంపయిన్ ను పరిశీలించిన ఎంపీడీఓ



**పోడూరు. ప్రజాజ్యోతి. ఆగస్టు 23.** సర్ స్పెషల్ ఇంటెన్సీవ్ రీవిజన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వేడంగి పోలింగ్ బూత్ లో ఆదివారం జరిగిన స్పెషల్ క్యాంపెయిన్ ను ఎంపీడీఓ బి మంగాకుమారి పరిశీలించారు. వేడంగి లోని 6,7,8,9 పోలింగ్ బూత్ లలో ఓటర్ల నుండి ఫారం - 6 , 7, 8 లను ఎంపీడీఓ స్వీకరించారు. తహసీల్దార్ కార్యాలయ సూపర్టెండెంట్ కె వి వి సత్యనారాయణ, వి అర్ ఓ సి హెచ్ వెంకటేశ్వరరావు బి యల్ ఓ లు పాల్గొన్నారు.

## బాలికల భద్రతపై పోలీసుల అవగాహన

**గుడ్ టచ్--బ్యాడ్ టచ్, సైబర్ మోసాలు, పోక్సో చట్టంపై విద్యార్థినులకు అవగాహన**



**డొంకరాయి ఆగస్టు 23. ప్రజా జ్యోతి డొంకరాయి:** పోలవరం జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ ఆదేశాల మేరకు, చింతూరు ఏఎస్పీ బొడ్డు హేమంత్ పర్యవేక్షణలో డొంకరాయి ఏజీహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్‌లో పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా పోలీస్ సీఐ కన్నప్పరాజు, డొంకరాయి ఎస్సై చరణ్ నాయక్, పోలీసు సిబ్బంది పాల్గొని విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గుడ్ టచ్--బ్యాడ్ టచ్, మహిళలు--బాలికల భద్రత, పోక్సో చట్టం, బాల్య వివాహాల నిరోధం, గంజాయి, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, రోడ్డు భద్రత తదితర అంశాలపై వివరించారు. బ్యాంకు ఖాతాలకు సంబంధించిన ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. అలాగే మహిళలు, బాలికలపై నేరాలు జరిగినప్పుడు భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని, అందుబాటులో ఉన్న శక్తి యాప్ వంటి భద్రతా సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై పూర్తి దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పోలీసులు సూచించారు.

## బాపట్ల మండలంలో 184 పోలింగ్ స్టేషన్ల గుర్తింపు



**బాపట్ల ఆగస్టు 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బాపట్ల మండలంలోని 18 గ్రామ పంచాయతీల పరిధిలో 36,158 మంది ఓటర్ల కోసం 184 పోలింగ్ స్టేషన్లను గుర్తించి శనివారం డ్రాఫ్ట్ జాబితాను విడుదల చేశారు. జాబితాలను మండల పరిషత్ కార్యాలయం, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, గ్రామాల్లోని ముఖ్య కూడళ్లలో ప్రదర్శించారు. ఈ నెల 26వ తేదీ సాయంత్రం వరకు అభ్యంతరాలను స్వీకరించి, పరిశీలన అనంతరం ఆగస్టు 31న జిల్లా కలెక్టర్ ఆమోదంతో పోలింగ్ స్టేషన్లను తుది ఖరారు చేయనున్నారు. మిగిలిన 10 గ్రామ పంచాయతీలు బాపట్ల మున్సిపాలిటీలో విలీన అంశం కోర్టు పరిధిలో ఉండటంతో వాటి జాబితాలను కూడా సిద్ధంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ ప్రక్రియను ఎంపీడీవో బాబురావు, ఉప ఎంపీడీవో రామకృష్ణ పర్యవేక్షించారు.

## నిర్విరామంగా హెల్త్ క్యాంపులు!..

## మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్ ఆదేశాలతో!..



**వి.ఆర్.పురం,ఆగస్టు23 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** చిన్నపిల్లల ఆరోగ్యం, విద్యార్థుల ఆరోగ్యం, ఆశ్రమ పాఠశాల స్టూడెంట్స్ కోసం, నిర్విరామంగా హెల్త్ క్యాంపులు నిర్వహిస్తామని రేఖపల్లి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్, చెప్పారు. ఆదివారం పోలవరంజిల్లా, వరరామ చంద్రాపురం, మండలం రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో ఉన్న ఆశ్రమ పాఠశాలలో డాక్టర్ నీలుఫర్, ఆదేశాలతో మెడికల్ క్యాంపులు నిర్వహించటం జరుగుతుంది. శనివారం, ఆదివారం, సున్నం వారిగూడెం, సోములగూడెం, మినీగురుకులం కస్తూరి బాయ్ స్కూళ్లల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి పిల్లలకు మందులుఇవ్వడం జరిగింది. పిల్లలకు ఎక్కువగా దురదలు, గజ్జితో ఇబ్బందులు పడుతున్నారని,25 మంది జ్వరంకేసులు,9 మందికి ఆర్.టి.డి,టెస్ట్ నిర్వహించి 9కేసులు నెగెటివ్,కాగా వీరికి పి.సి.ఎం, ఇంజక్షన్ చేశామని, జలుబు, దగ్గు, ఉన్నవారు, 30 మంది పిల్లలకు, మందులు పంపిణీ చేయడం అలాగేస్కూలు హాస్టల్ పరిధిలో పరిశుభ్రతను పాటించాలని వివరించడం జరిగిందని, అలాగే పిల్లలకు శుభ్రత గురించి తగిన జాగ్రత్తలు పాటించాలని చెప్పటం జరిగిందని, ఈ మెడికల్ క్యాంపులో ఏ.ఎన్. ఎం,లు ఆశలు,పాల్గొన్నారు.

## వాహనధ్రువ పత్రాలు ప్రతీ వాహన దారుడు కలిగి ఉండాలి!..

**డ్రైవింగ్ లైసెన్సు తప్పనిసరి!..**

**ఎస్సై షేక్ సాధిక్!..**



**వి.ఆర్.పురం,ఆగస్టు23(ప్రజాజ్యోతి ప్రతినిధి)**వాహనధ్రువ పత్రాలు"ఆటో"వాహనదారులు కలిగి ఉండాలని, ఎస్సై షేక్ సాధిక్,సూచించారు.ఆదివారం ప్రెస్ నోట్, విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని,ఆటో యూనియన్‌డఆటో డ్రైవర్లకు, మీరు, మీఆటోను నడిపేసమయంలో డ్రైవర్ పక్కన ఎవరూ కూర్చొని ఉండకుండా, సూచుకోవాలని హెచ్చరించారు.మీరు మీవాహనానికి వెనుకవైపు రేడియంస్టిక్కర్ను నాలుగు లైన్లుగా ఎరుపురంగులో ఉండేవిధంగా చూసుకోవాలని వివరించారు.ప్రయాణికులను పరిమితికి మించి ఆటోలో ఉన్నట్లయితే వారిపై"ఈ"చలానా యాప్ ద్వారా ఫైన్లునమోదు చేస్తామనిపేర్కొన్నారు.ఆటో డ్రైవర్లు,పోలీస్ వారికి సహకరించాలని కోరారు.ఆటో యొక్క సరైనధ్రువపత్రాలు "మరియు" డ్రైవింగ్ లైసెన్సలు తప్పనిసరిగా మీఆటోలో ఉండే విధంగాచూసుకోవాలని సూచించారు.సరైన ధ్రువపత్రాలు లేకుంటే చర్యలుతీసుకుంటామని తెలిపారు.పైవిషయాలను తూచా తప్పకుండాపాటించాలని తెలియజేశారు.

## వరిదనంలో ఉచిత కంటి వైద్య శిబిరం.

## 150 మందికి వైద్య సేవలు.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగస్టు 23.**వరిదనం గ్రామం వినాయక ఆలయం వద్ద యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్, లయన్స్ నగర్ వినాయక యూత్ ఆధ్వర్యంలో, దొడ్డా ఏడుకొండలు, నరసింహారావు గార్ల సహాయంతో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పాలకొల్లు అమరావతి హాస్పిటల్ కంటి వైద్యులు సుమారు 150 మందికి వైద్య సేవలు అందించారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన క్లబ్ గవర్నర్ పెనుమాక రామ మోహనరావు శిబిరం నిర్వహణ కు తోడ్పాటు అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగినీడి వెంకట రంగారావు, గంధం యేసుపాదం, శిరిగినీడి రాంబాబు, జక్కంపూడి మదన్ మోహన్, పోకల రాము, డాక్టర్ ముచ్చెర్ల సంజయ్, కానూరి ప్రభాకరరావు, పస్యావుల రవి కుమార్, కర్రా నరసింహారావు, కేవీ సుబ్రమణ్యం, ఇనుకొండ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్ లలో స్పెషల్ క్యాంపయిన్.

**ఓటర్ల నుండి ఫారం - 6 , 7, 8 లు స్వీకరణ.**



**పోడూరు. ప్రజాజ్యోతి. ఆగష్టు 23.** సర్ స్పెషల్ ఇంటెన్సీవ్ రీవిజన్ కార్యక్రమంలో భాగంగా ఆచంట మరియు పాలకొల్లు నియోజకవర్గాల్లో పోడూరు మండలం నకు సంబంధించిన పోలింగ్ బూత్ లలో ఆదివారం స్పెషల్ క్యాంపెయిన్ డే నిర్వహించి ఓటర్ల నుండి ఫారం - 6 , 7, 8 లను స్వీకరించినట్లు తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ తెలిపారు. సర్ షెడ్యూల్ లో భాగముగా జారీ చేసిన నోటీసులుకు సంబంధించి హియరింగు, అప్లోడ్ కార్యక్రమం చేపట్టడం జరిగినదని తహసీల్దార్ తెలిపారు. మండలంలోని పెనుమదం, జిన్నూరు గ్రామాలలోని పోలింగ్ స్టేషన్లను తహసీల్దార్ స్వయంగా పరిశీలించారు.

## ఉరవకొండ నియోజకవర్గంలో పలు వివాహ శుభకార్యాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి



**ఆగస్టు 23 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు:-** ఉరవకొండ నియోజకవర్గం లో జరిగినట్టు వంటి పలు వివాహ శుభ కార్యక్రమకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ఉరవకొండ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వై విశ్వేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో యువ నాయకుడు వై నిఖిల్ నాథ్ రెడ్డి గారు,జిల్లా అధికార ప్రతి నిధి వీరన్న మరియు వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ సోదరుని వివాహ శుభకార్యానికి హాజరైన ప్రణయ్ రెడ్డి



**ఆగస్టు 23 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-**బెళుగుప్ప మండలం గుండ్లపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ పురుషోత్తం యాదవ్ గారి తమ్ముడు శ్రీధర్ పెళ్లి కి యువనేత ప్రణయ్ రెడ్డి గారూ హాజరయ్యారు ఈ కార్యక్రమంలో యువనేత తో పాటు బేలుగుప్ప మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్తినీడి వారి నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న డాక్టర్ చల్లా.



**ఆలమూరు ఆగష్టు 23(ప్రజాజ్యోతి):**తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలం ఆరికరేవులలో ఆదివారం జరిగిన సత్తినీడి అప్పన్న, సంధ్య దంపతుల కుమారుడు భాస్కర రమేష్, తేజ ల నిశ్చితార్థ వేడుకలో పాల్గొని కాబోయే నూతన వధువరులను ఆశీర్వదించి, దీవించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి కృష్ణ, దొండపాటి సుబ్బరాజు, సత్తినీడి వెంకటేశులు,దేవన దుర్గ ప్రసాద్,పంపన అంజిబాబు, వడ్లమూరి రాజు, మల్యాల బాబి, పాలూరి బుల్లబ్బాయి,ఎలుగుబంట్ల బూరయ్య,కోనసీమ శివ,డిపిరావు,ఎరుకొండ గణేష్,లంకే వెంకటరెడ్డి,నార్గని సెంథిల్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలజాబితాసిద్ధం!..




**వి.ఆర్.పురం,ఆగస్టు23(ప్రజాజ్యోతి ప్రతినిధి)**గ్రామపంచాయతీ ఎన్నికలపోలింగ్ కేంద్రాల జాబితా చిన్నమట్టపల్లి,గ్రామ పంచాయతీ ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికలసంఘం సూచనల మేరకు23.08.2026వ తేదీన గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాల జాబితా సిద్ధంచేసి, 1:-చిన్నమట్టపల్లిగ్రామపంచాయతీ నోటీస్ బోర్డునందు మరియు 2:-చింతరేగుపల్లి ప్రభుత్వ స్కూలు నందు ప్రచురించడం జరిగినది.

**ముఖ్య తేదీలు!..**

26-08-2026 లోపుపోలింగ్ కేంద్రాలపై ప్రజలనుంచి అభ్యంతరాలు,సూచనలు స్వీకరణ.

29-08-2026

జిల్లా కలెక్టర్ జిల్లాఎన్నికల అధికారి ద్వారా జాబితాకు ఆమోదం.

31-08-2026

పోలింగ్ కేంద్రాల తుదిజాబితా ప్రచురణ.

**ప్రజలకు విజ్ఞప్తి!..**

పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రచురించిన తరువాత, మీవార్డుకు కేటాయించిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించండి.ఏవైనా అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే 26-08-2026 లోపు గ్రామ పంచాయతీ కార్యదర్శికి తెలియజేయండి.

**మీఓటు -- మీహక్కు!..**

ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనండి.

ప్రజల అవగాహన కోసం

## ఆశా వర్కర్లకు అదనపు పనులు వద్దు

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్. బాబూరావు



**బాపట్ల ఆగస్టు 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**ప్రజలకు క్షేత్రస్థాయిలో ఆరోగ్య సేవలందించే ఆశా కార్యకర్తలను అదనపు పనులతో ఇబ్బందులకు గురిచేయవద్దని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్. బాబూరావు కోరారు. ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డీఎంహెచ్ఓ ఎస్. విజయమ్మతో శనివారం నిర్వహించిన సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు.ఆశా పోస్టుల భర్తీ, సిమ్ రీఛార్జ్, జీతాల చెల్లింపులో జాప్యం, ఎన్‌పీసీఐ సాంకేతిక సమస్యలతో పాటు ఆన్‌లైన్ పనులకు అదనంగా ఫిజికల్ రికార్డుల నిర్వహణను నిలిపివేయాలని నాయకులు కోరారు. సచివాలయాల్లో రోజంతా కూర్చోబెట్టి విధులు నిర్వహించే విధానానికి స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు.సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్ఓ విజయమ్మ హామీ ఇచ్చారు. సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ధనలక్ష్మి, కార్యదర్శి వెంకటేశ్వరమ్మ, సీఐటీయూ నాయకులు శరత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతో గ్రామాల్లో ఐక్యత బలోపేతం





**బాపట్ల ఆగస్టు 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** కర్లపాలెం మండలం కొత్త నందాయపాలెం గ్రామంలో భక్తిశ్రద్ధల మధ్య శ్రీ అంకమ్మ తల్లి దేవస్థాన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. నూతనంగా నిర్మించిన పిట్టువారి ఇలవేల్పు ఆలయంలో జరిగిన కార్యక్రమానికి బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలతో కోన రఘుపతి మాట్లాడి ఆలయ నిర్మాణ విశేషాలను తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు సంప్రదాయాలను కొనసాగిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇటువంటి కార్యక్రమాలు గ్రామాల్లో భక్తిభావంతో పాటు ప్రజల మధ్య స్నేహభావం, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.విగ్రహ ప్రతిష్ఠ అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కోన రఘుపతి పాల్గొన్నారు. కార్యక్రమానికి భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## కార్యకర్త భార్య మరియు కుమార్తె ప్రమాదవశాత్తు మరణించడం చాలా బాధాకరం.

:-నివాళులు అర్పించిన జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య





**కౌతాళం, ఆగష్టు 23 ప్రజా జ్యోతి** శనివారం రోజున మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం సులేకేరి గ్రామనికి చెందిన తెలుగుదేశం పార్టీ వీరాభిమాని రసూల్ గారి భార్య అంగన్వాడీ ఆయా "షాహిన్ (38) కుమార్తె యాసిన్ (13) దైవదర్శనం కోసం హంపి వెళ్ళి తుంగభద్ర నది నందు స్నానం ఆచరిస్తూ ప్రమాదవశాత్తు నదిలో కొట్టుకుపోయి తల్లి కూతుళ్లు మృతి చెందడం అత్యంత బాధాకరం. కర్ణాటక పోలీస్ మరియు ఎన్డీఆర్ఎఫ్ సహాయంతో నిన్నటి సాయంత్రం షాహిన్ గారి మృత దేహం లభ్యంతో కుటుంబంలో విషాద ఛాయలు అమలుకున్నాయి. ఈరోజు గ్రామానికి వెళ్ళి మృతదేహానికి నివాళులర్పిస్తూ శాంతిని కాంక్షిస్తూ,కుటుంబానికి ప్రాగాడ సానుభూతి తెలియజేస్తూ అన్ని విధాలు అండగా ఉంటామని, ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి లబ్ధిని కుటుంబానికి చేరే వరకు అండగా ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమములో గ్రామ నాయకులు నాగిరెడ్డి,హనుమంతు రెడ్డి, పురుషోత్తం, బిజెపి లింగన్న,కె ఆర్ చంద్ర,కురి నరసప్ప,శివరామిరెడ్డి,మగ్రిసిద్ద,ఈరణ్ణ వెంకటేష్,లక్కే గోవిందు,శివ చూడి, హల్వి ప్రకాశ్ మొదలగు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది

# వైభవంగా ధ్వజస్తంభ పున: ప్రతిష్ట మహోత్సవం







**చాగలమర్రి , ఆగస్టు 23( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** గ్రామంలోని చెన్నకేశవ ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ పూజలను ఆదివారం ఆలయ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, వేద పండితుడు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో యంత్ర ప్రతిష్ఠ ధ్వజప్రతిష్ఠ ధ్వజా రోహణము గోదర్శనం మహా మంగళహారతి కుంభాభిషేకం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. మూడు రోజుల పాటు పూజారులు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యములో కిషోర్ శర్మ , లక్ష్మీకాంత్ శర్మ నాగ ఫణీంద్ర శర్మ ప్రసాద్ శర్మ చరణ్ శర్మ పవన్ కుమార్ అనంత సుబ్బనాచార్యులు పూజలు చేసి ఆదివారం వైభవంగా ధ్వజస్తంభం పున: ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించా రు.ధ్వజస్థంభ ప్రతిష్ఠకు గాను ఉభయదారులుగా పుల్లెల సూర్యనారాయణ రెడ్డి మరియు సోదరీమణులు పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతిష్ట అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బొడ్డు వేణుగోపాల్ రెడ్డి కమిటీ సభ్యులు హిందూ ఐక్య సంఘం సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# లోలుగు లో మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

- సుమారు 150 మందికి పైగా ఉచితంగా వైద్య పరీక్షలు
- టిడిపి జిల్లా తెలుగు యువత సెక్రటరీ లోలుగు వెంకట్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం
- గ్రామీణ ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించేందుకే వైద్య శిభిరం ఏర్పాటు
- రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతా : లోలుగు వెంకట్ నాయుడు



**పొందూరు, ప్రజాజ్యోతి న్యూస్:**శ్రీకాకుళం మెడికవర్ హాస్పిటల్ వారి సహకారంతో పొందరు మండలం లోలుగు గ్రామంలో ఆదివారం నాడు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.గ్రామపంచాయతీ పరిధిలోని అమ్మవారి గుడి దగ్గర ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజల తరలివచ్చి ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ క్యాంపును జిల్లా టీడీపీ యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ లోలుగు వెంకట్ నాయుడు కూటమి సర్పంచ్ అభ్యర్థి లోలుగు కామరాజు మాస్టర్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మందికి పైగా గ్రామస్తులకు ఉచితంగా గుండె సంబంధిత పరీక్షలు (ఈ.సి.జి ), షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను మెడికవర్ వైద్య బృందం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్ నాయుడు స్వయంగా పాల్గొని మొదటగా తానే బీపీ పరీక్ష చేయించుకుని ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, క్యాంపును పర్యవేక్షించారు. అలాగే కామరాజు మాస్టర్ ఇంటింటికీ వెళ్లి ప్రజలను క్యాంపునకు ఆహ్వానించి, వృద్ధులకు స్వయంగా సహాయం చేస్తూ క్యాంపు విజయవంతంలో కీలక పాత్ర పోషించారు.ఈ సందర్భంగా వెంకట్ నాయుడు గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు ఉచితంగా అందించాలనే ఉద్దేశంతో ఈ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని పేర్కొన్నారు. అనంతరం కామరాజు మాస్టర్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యమే తమ బాధ్యత అని వెంకట్ నాయుడు సహకారంతో లోలుగు గ్రామాన్ని ఆరోగ్యవంతమైన గ్రామంగా, అభివృద్ధి పథంలో నడిపించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.క్యాంపు విజయవంతానికి సహకరించిన మెడికవర్ యాజమాన్యానికి, వైద్యులకు, గ్రామ ప్రజలకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# హరిత గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ధవళ పేట మాజీ సైనికులు

- గ్రామ అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తున్న గ్రామ వారియర్స్
- గ్రామ అభివృద్ది ప్రతీ ఒక్కరి బాధ్యత
- విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన
- మొక్కల పెంపకం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి
- మాజీ సైనికులు కంచరాన సూరన్న నాయుడు, బగాది సత్యారాజు





**జి సిగడాం , ప్రజాజ్యోతి న్యూస్:**జి సిగడాం మండలం ధవళ పేట గ్రామ అభివృద్ధిలో గ్రామానికి చెందిన మాజీ సైనికులు, ప్రస్తుతం విధుల్లో ఉన్న సైనికులు తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.గ్రామంలో సుమారు 60 మంది మాజీ, ప్రస్తుత సైనికులు ఒక గ్రూప్ గా ఏర్పడి పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.విద్యార్థులను ప్రోత్సహించడం, పర్యావరణ పరిరక్షణ, ఆలయ సేవలు, గ్రామ అభివృద్ధి వంటి కార్యక్రమాలను చేపడుతున్నారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఇటీవల వారికి బహుమతులు అందజేశారు. అలాగే ఆలయ అర్చకులు కాలం చేయడంతో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. గ్రామంలో మొక్కలు నాటడంతో పాటు ,సైనిక సేవలు పూర్తి చేసుకుని రిటైర్మెంట్‌పై గ్రామానికి తిరిగి వచ్చిన వారిని ఆహ్వానించి ఘనంగా సత్కరించే కార్యక్రమాలు చేపడుతున్నారు. వీటితో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆదివారం నాడు గ్రామంలో ఉన్న పాఠశాల ప్రాంగణంలో ముక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను కూడా భాగస్వాములను చేస్తూ తద్వారా చిన్నారుల్లో ప్రకృతి పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాజీ సైనికుడు , గ్రామ మాజీ సర్పంచ్ ,విజయనగరం పార్లమెంట్ బీసీ సెల్ కమిటీ అధికార ప్రతినిధి కంచరాన సూరన్న నాయుడు ,మాజీ సైనికుడు బగాది సత్యరాజు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని, దేశానికి సేవ చేసిన సైనికులు గ్రామానికి కూడా తమ వంతు సేవ చేయాలనే ఉద్దేశంతో గ్రామ వారియర్స్ ఏర్పడటం జరిగిందన్నారు. గ్రామాన్ని హరిత గ్రామంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని, గ్రామ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు కృషి చేస్తామని చెప్పారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచేందుకు వారిని సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు.. గ్రామానికి సేవలందిస్తున్న వారిని గౌరవించడం, అవసరమైన వారికి ఆర్థిక సహాయం అందించడం వంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు గ్రామ పెద్దలు విద్యార్థులు యువకులు పాల్గొన్నారు

# ఎల్ఎల్‌సీపై గస్తీ లేకపోతే ఏపీ వాటా నీరు గల్లంతే...!

## కర్ణాటకలో అడ్డగోలుగా నీటి వినియోగం.. ఏపీ సరిహద్దుకు నీరు చేరడంపై ఆందోళన

## ప్రత్యేక నిఘా పెట్టాలి.. కర్నూలు, బళ్లారి కలెక్టర్లు చొరవ చూపాలి

## ఏపీకి 600--650 క్యూసెక్కుల నీరు చేరేలా పకడ్బందీ చర్యలు అవసరం ఎల్ఎల్‌సీ డీసీ మాజీ చైర్మన్ తప్పేట రామిరెడ్డి



**హోళగుంద, ఆగస్టు 23, ప్రజా జ్యోతి న్యూస్ –** తుంగభద్ర దిగువ కాలువ (ఎల్ఎల్‌సీ)కు సాగునీటిని సరఫరా చేయడం హర్షించదగ్గ పరిణామమని, అయితే కాలువపై నిరంతరం గస్తీ, పర్యవేక్షణ లేకపోతే ఆంధ్రప్రదేశ్ సరిహద్దుకు రావాల్సిన వాటా నీరు చేరడం కష్టమని ఎల్ఎల్‌సీ డీసీ మాజీ చైర్మన్ తప్పేట రామిరెడ్డి అన్నారు. ఏపీ వాటా నీటిని కాపాడేందుకు కర్నూలు, బళ్లారి జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. ఆదివారం ఆదోనిలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామిరెడ్డి మాట్లాడుతూ.. ఏపీకి రావాల్సిన ఎల్ఎల్‌సీ వాటా నీటిని సాధించేందుకు కర్నూలు జిల్లా ప్రజాప్రతినిధులు, మంత్రులు చేసిన కృషికి కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఇకపై కూడా ఇదే స్థాయిలో అప్రమత్తత అవసరమని స్పష్టం చేశారు.

**కాలువపై గస్తీ తప్పనిసరి**

ఎల్ఎల్‌సీ 135వ కిలోమీటర్ నుంచి ఏపీ సరిహద్దు వరకు కాలువపై ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేసి నీటి చౌర్యాన్ని అరికట్టాలని రామిరెడ్డి డిమాండ్ చేశారు. కర్ణాటకలోని రైతులు, రైతు సంఘాలను ఒప్పించి ఏపీకి రావాల్సిన వాటా నీరు సక్రమంగా వచ్చేలా అక్కడి ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని కోరారు.ఏపీ సరిహద్దుకు 600 నుంచి 650 క్యూసెక్కుల మేర నీరు చేరేలా చూడాల్సిన బాధ్యత కర్ణాటక ప్రజాప్రతినిధులు, ఎల్ఎల్‌సీ అధికారులు, ఏపీ అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. కాలువపై నిరంతర పర్యవేక్షణ లేకపోతే పరిస్థితి ప్రతికూలంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**కర్ణాటకలో అక్రమంగా నీటి వినియోగం**

కర్ణాటకలో ఇప్పటికే ఎల్ఎల్‌సీ 155వ కిలోమీటర్ వరకు రైతులు పెద్దఎత్తున వరి సాగు చేస్తున్నారని రామిరెడ్డి పేర్కొన్నారు. ఏపీ అధికారులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా లేకపోతే సరిహద్దుకు రావాల్సిన నీటిపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు.మూడు రోజుల క్రితం కర్ణాటకలోని ఒక డీపీ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే బలవంతంగా వచ్చి కాలువ షట్టర్లను తెరిచిన ఘటనను ఆయన ప్రస్తావించారు. ఇలాంటి పరిణామాలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.రైతులు దీర్ఘకాలిక పంటలకు దూరంగా ఉండాలి ప్రస్తుతం ఉన్న నీటి లభ్యత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఎల్ఎల్‌సీ ఆయకట్టు రైతులు దీర్ఘకాలిక పంటలు సాగు చేయవద్దని రామిరెడ్డి సూచించారు. పశుగ్రాసం అవసరాల మేరకు మాత్రమే సాగు చేసుకోవాలని, నీరు వస్తుందని ఎవరైనా చెప్పిన మాటలను నమ్మి ఇతర పంటలు సాగు చేసి నష్టపోవద్దని హెచ్చరించారు.కాలువకు 90 రోజుల పాటు నీరు అందుబాటులో ఉంటుందని అధికారులు చెబుతున్నప్పటికీ, నీటి లభ్యతను బట్టి ఎప్పుడైనా సరఫరా నిలిచిపోయే అవకాశం ఉందని రైతులు గుర్తుంచుకోవాలన్నారు పంటల సాగులో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

**సమిష్టి కృషితోనే ఏపీ వాటా నీరు**

కర్ణాటక ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు ఏపీ వాటా నీటిని సరిహద్దుకు చేరేలా బాధ్యతగా వ్యవహరించాలని రామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే ఏపీ ప్రభుత్వం, కర్నూలు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా నిరంతరం పర్యవేక్షిస్తూ కర్ణాటక అధికారులతో సమన్వయం చేసుకోవాలని కోరారు."ఎల్ఎల్‌సీపై గస్తీ, నిరంతర పర్యవేక్షణ ఉంటేనే ఏపీకి రావాల్సిన వాటా నీరు సక్రమంగా చేరుతుందనీ,అందరూ సమిష్టిగా పనిచేస్తేనే రైతులకు న్యాయం జరుగుతుందని రామిరెడ్డి స్పష్టం చేశారు.


# గన్నవరంలో ఆధ్యాత్మిక వైభవం!

## కన్నులపండువగా నూతన కళ్యాణ మండపం ప్రారంభోత్సవం

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, అన్నప్రసాద వితరణ



శ్రీ కార్తికేయ శివాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తున్న దృశ్యం



గన్నవరంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపం

**ఎటపాక, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి):**పోలవరం జిల్లా ఎటపాక మండలం పరిధిలోని గన్నవరం గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. స్థానిక శ్రీ కార్తికేయ శివాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపం ప్రారంభోత్సవం ఆదివారం ఉదయం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణలు, ప్రత్యేక పూజా కార్యక్రమాల నడుమ కళ్యాణ మండపాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

**భక్తిశ్రద్ధలతో సామూహిక వ్రతాలు**

నూతన మండప ప్రారంభోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను వైభవంగా నిర్వహించారు. ఈ వ్రత మహోత్సవంలో గన్నవరం సహా పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విశేష పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తుల సందడి, హరినామస్మరణలతో మార్మోగింది.

**భక్తులకు అన్నప్రసాద వితరణ**

పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఘనంగా అన్నప్రసాద వితరణ చేపట్టారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామంలో నూతనంగా అందుబాటులోకి వచ్చిన ఈ కళ్యాణ మండపం ఆలయ సర్వతోముఖాభివృద్ధికి, స్థానిక భక్తుల శుభకార్యాల అవసరాలకు ఎంతో దోహదపడుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీజేపీ కార్యకర్తకు అండగా కంబాల శ్రీనివాసరావు

**భద్రాచలం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బొర్రా కామేశ్వరికి రూ.50 వేల ఆర్థిక సహాయం**




**కూనవరం: ఆగస్టు 23. ప్రజా జ్యోతి** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి భద్రాచలంలోని రమేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీజేపీ గిరిజన మహిళా కార్యకర్త బొర్రా కామేశ్వరికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు అండగా నిలిచారు. పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం బొట్టిగూడెం గ్రామానికి చెందిన కామేశ్వరి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించాలని ఆమె బంధువులు, పార్టీ శ్రేణులు కంబాల శ్రీనివాసరావును కోరారు.వెంటనే స్పందించిన ఆయన కామేశ్వరి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, పార్టీ శ్రేణుల ద్వారా ఆమెకు ధైర్యం కల్పించారు. వైద్య ఖర్చుల కోసం రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని ఆన్‌లైన్ ద్వారా అందజేశారు.ఆపద సమయంలో పార్టీ కార్యకర్తకు అండగా నిలిచిన కంబాల శ్రీనివాసరావుకు కామేశ్వరి కుటుంబ సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. కామేశ్వరి త్వరగా కోలుకోవాలని కంబాల శ్రీనివాసరావు ఆకాంక్షించారు

## ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాల్లో పాల్గొన్న ఎర్రకోట రాజీవ్ రెడ్డి



**నందవరం, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):** కనకవీడుపేట గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా నిర్వహించిన శ్రీ గురు దత్తాత్రేయ పీఠం, శ్రీ గణపతి నవగ్రహ శివాలయం, శ్రీ ఆంజనేయస్వామి ఆలయ శిఖర ప్రతిష్ఠ మహోత్సవాల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి పాల్గొన్నారు. శ్రీ యోగానంద లింగ గురుస్వామి వారి బృందావనం, శిఖర ప్రతిష్ఠ కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న రాజీవ్ రెడ్డికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికి శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామప్ప లచ్చప్ప తాత ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని, యువతకు మంచి భవిష్యత్తు లభించాలని ఆకాంక్షించారు. కనకవీడుపేట గ్రామం సస్యశ్యామలంగా, ప్రశాంతంగా అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కేవీ హనుమంతు, రామిరెడ్డి, లింగడు వెంకటేష్, బి. నాగేష్, బి. మల్లన్న, మునిస్వామి, రామన్న గౌడ్, లింగప్ప, వీరేష్, మారెప్ప, బసవరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరుకుంద ఈరన్న స్వామి సన్నిధిలో మంత్రాలయం టీడీపీ ఇంచార్జి కుటుంబం



**కౌతాళం, ఆగస్టు 23 ప్రజా జ్యోతి** శ్రావణ మాస ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంత్రాలయం టీడీపీ ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి కుటుంబ సమేతంగా ఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రాన్ని సందర్శించి,శ్రీ ఈరన్న స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.ఈ సందర్భంగా స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. నియోజకవర్గ ప్రజలపై స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖపట్నం అర్కా ఆస్పత్రిలో ఆరోగ్యం బాగోలేక చికిత్స పొందుతున్న రాష్ట్ర లేబర్ బోర్డ్ డైరెక్టర్ జోగులను పరామర్శించిన రాష్ట్ర జి.సి.సి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్.



**అనంతగిరి మండలం. ఆగస్టు 23. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామ రాజు జిల్లా. అనంతగిరి మండలం. అనంతగిరి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు లేబర్ బోర్డ్ డైరెక్టర్ మొష్య జోగులుకు కొద్ది రోజులుగా ఆరోగ్య పరిస్థితి బాగోలేను కారణంగా విశాఖపట్నం ఆర్కా ఆసుపత్రిలో వైద్య చికిత్సలు పొందుతున్నారు. సమాచారం తెలుసుకున్న రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆదివారం నాడు ఆర్కా ఆసుపత్రిని సందర్శించి ఆరోగ్య పరిస్థితులు వైద్యుల ద్వారా తెలుసుకొని చికిత్స పొందుతున్న జోగులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని శ్రావణ్ కుమార్ వైద్యులను కోరారు.

## ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న దేశాయ్ మాధవరావు



**నందవరం, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు నందవరం గ్రామంలో 45 రోజుల "ఇంటింటా తెలుగుదేశం" కార్యక్రమాన్ని నిర్వహించిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు దేవల భీమేష్ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలోని 39వ బూత్ పరిధిలో ఈ కార్యక్రమం జరిగింది.దేశాయ్ మాధవరావు, బూత్ ఇన్‌చార్జ్ సాతర్ల నరసింహులు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బూత్ ఇన్‌చార్జ్ బెస్ట్ ఈరన్న, డీలర్ మల్లికార్జున, వెంకటేశ్వర్లు, డాక్టర్ శ్రీనివాసులు, చిన్న పోతప్ప తదితరులు,నాయకులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ ఆంజనేయస్వామి శిఖర ప్రతిష్ఠ, శ్రీ ఈశ్వరస్వామి గోపుర ప్రతిష్ఠ పూజలు





**నందవరం, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):** నందవరం మండలం కనకవీడుపేట గ్రామంలో ఆదివారం ఆధ్యాత్మిక వైభవం వెల్లివిరిసింది. శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ శిఖర ప్రతిష్ఠ, శ్రీ ఈశ్వరస్వామి దేవాలయ గోపుర ప్రతిష్ఠ పూజా కార్యక్రమాలను గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన గురురాజు దేశాయ్ స్వామికి గ్రామ ప్రజలు డ్రమ్స్, బాణాసంచాలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం దేవాలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో గురురాజు దేశాయ్ పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు. శాస్త్రోక్తంగా నిర్వహించిన శిఖర, గోపుర ప్రతిష్ఠ పూజల సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో కళకళలాడింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివార్లకు ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురురాజు దేశాయ్ మాట్లాడుతూ కనకవీడుపేట గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలు మాత్రమే కాకుండా హిందూ ధర్మం, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. మన ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడుకోవడంతో పాటు దేవాలయాల అభివృద్ధికి ప్రజలతో కలిసి ముందుకు సాగుతామని అన్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా భక్తులు "జై శ్రీరామ్.. జై హనుమాన్.. ఓం నమః శివాయ.. భారత్ మాతాకీ జై" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం భక్తి, ధర్మం, సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనంగా ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మేకల మల్లన్న, ఓంకార్, బోయ రామప్ప, బోయ లోకేష్, ఈరన్న, వీరేష్, లింగన్న, శాంతన్న, అంజి, దస్తగిరి, నరసింహుడు తిదితరులు పాల్గొన్నారు.

## తోవి గీత్తర నరసప్ప (వైస్సార్సీపీ మాజి సర్పంచ్) కుమారుడు వివాహానికి ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్ ఆర్సిపి టీటీడీ ట్రస్ట్ బోర్డ్ మాజి సభ్యులు వై. సీతారామ రెడ్డి





**కౌతాళం, ఆగస్టు 23 ప్రజా జ్యోతి** ఆదివారం రోజున ఆదోనిలో తోవి సర్పంచ్ గిత్తర నరసప్ప కుమారుడు వివాహానికి తిరుమల తిరుపతి దేవస్థాన ట్రస్ట్ బోర్డ్ మాజీ సభ్యుడైన వై. సీతారామ రెడ్డి హాజరయ్యారు.వారు నవవధువులను ఆశీర్వదించారు. తోవి మాజీ సర్పంచ్ నరసప్ప వై.సీతారామ రెడ్డిని శాలవ, పూలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కౌతాళం వైఎస్ ఆర్సిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద ఆచారి, పెద్దకడుబురు మండలం కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, బదినేహల్ కో-ఆప్షన్ ఆర్డ్ మెంబర్ మాబుసాబ్ ఎమ్మెల్యే పిఏ వెంకట్రామి రెడ్డి,వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, మాజీ సర్పంచ్ పాల్ దినకర్, మాజీ ఉప సర్పంచ్ సత్ర తిక్కయ్య, కుంబనుఋరు సర్పంచ్ అనిల్ కుమార్,వడ్డే రాము ఉమాపతి,వార్డ్ మెంబర్ రామకృష్ణ, ఎంపీటీసీ ముఖన్న, వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా మండల కన్వీనర్ ఖాదర్ లింగ మరియు కౌతాళం మండలంకు సంబంధించిన వివిధ గ్రామ సర్పంచులు గ్రామ నాయకులు మరియు కార్యకర్తలు మరియు వైఎస్ఆర్సిపి మాజీ సర్పంచ్ తోవి గిత్తర సర్పంచ్ వారి ఫ్యామిలీ పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- ఇంటింటికీ సంక్షేమం , ప్రతీ కుటుంబానికి అభివృద్ధి సంక్షేమం , అభివృద్ధిని సమపాళ్లలో అందిస్తున్న ఘనత కూటమిది
- భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణం ఉత్తరాంధ్ర అభివృద్ధిలో మైలురాయి లోలుగు లో విస్తృతంగా ఇంటింటికీ సంక్షేమం ,అభివృద్ధి ప్రచార కార్యక్రమం
- రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేస్తున్న జిల్లా తెలుగు యువత సెక్రటరీ లోలుగు వెంకట్





**పొందూరు, ప్రజాజ్యోతి న్యూస్:** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తుందని జిల్లా తెలుగు యువత సెక్రటరీ లోలుగు వెంకట్ అన్నారు. రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆదేశాల మేరకు పొందూరు మండలం లోలుగు గ్రామంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గత రెండేళ్లలో ప్రజా సంక్షేమం గ్రామీణాభివృద్ధి మౌలిక వసతుల కల్పనలు కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతీ కుటుంబానికి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అటు అభివృద్ధి ఇటు సంక్షేమాన్ని సమపాళ్లలో అందిస్తూ ప్రజా మన్నలను పొందుతున్నారు. విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు వంటి వ్యక్తి ముఖ్యమంత్రి అయితే ఎలా ఉంటుందో ఆంధ్రరాష్ట్రాన్ని చూస్తే అర్థమవుతుందని తెలిపారు. రెండేళ్ల పాలనలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ అభివృద్ధి ప్రదాతగా నిలుస్తున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు విమానాశ్రయం నిర్మాణం ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. వలసల నివారణే ధ్యేయంగా పరిశ్రమల నెలకొపడం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని నెరవేరుస్తుందన్నారు. ఎన్టీఆర్ భరోసా ఫించన్ తల్లికి వందనం ద్వారా ఒక్కో బిడ్డకు రూ. 15 వేలు ,దీపం 2 పథకం ద్వారా ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవతో ప్రతీ ఏటా రైతుకు రూ. 20 వేలు,అన్న క్యాంటీన్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందన్నారు. ఎమ్మెల్యే రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంద న్నారు. సీసీ రోడ్ల నిర్మాణాలు కాలువలు మౌలిక వసతుల సదుపాయాలను కల్పిస్తూ ప్రతీ గ్రామాన్ని అత్యంత సుందరం గా తీర్చిదిద్దుతున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. నియోజకవర్గం లో వలసలు నివారించే దిశగా పరిశ్రమలు నెలకొల్పేందుకు ఆయన చేస్తున్న కృషి ఎనలేనిది అని తెలిపారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్క కార్యకర్త నాయకుడు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో లోలుగు కూటమి సర్పంచ్ అభ్యర్థి లోలుగు కామరాజు తెలుగుదేశం పార్టీ నాయకులు లోలుగు శ్రీరామ్మూర్తి లోలుగు ఉపేంద్ర , లోలుగు సాయి , లావేటి జోగి నాయుడు లోలుగు రఘు , లోలుగు కిషోర్ లావేటి సోమేశ్వర రావు కడుపూరు రాంబాబు జి రమేష్ నవిరి రమేష్ స్తానిక కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లకు ఎస్సై నాగార్జున కౌన్సిలింగ్

**ప్యాపిలి ఆగస్టు 23 (రిపోర్టర్ మధు మోహన్ ) ప్రజ్వల ప్రభ న్యూస్** ప్యాపిలి పోలీసు స్టేషన్ పరిధిలో ఎస్సై నాగార్జున ఆదివారం రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం రౌడీషీటర్లకు, నేరచరిత్ర గలవారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ లో భాగంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలన్నారు. ప్రజల శాంతిభద్రతలకు విగాథం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## కుక్కలవారిపాలెంలో వజ్ర ప్రహార్ కార్డన్ సెర్చ్

ఈగల్,జిల్లా పోలీసుల సమన్వయంతో విస్తృత తనిఖీలు




**బాపట్ల ఆగస్టు 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**నేర నియంత్రణ, మాదకద్రవ్యాల కట్టడే లక్ష్యంగా ఆపరేషన్ వజ్ర ప్రహార్ లో భాగంగా బాపట్ల రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కుక్కలవారిపాలెంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. బాపట్ల ఎస్‌డీపీవో సీహెచ్ చంద్రమౌళి పర్యవేక్షణలో ఈగల్ సిబ్బంది, జిల్లా పోలీసు బలగాలు సంయుక్తంగా తనిఖీలు చేపట్టాయి.డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్, ఈగల్ ఐజీపీ ఆకే. రవికృష్ణ, ఐపీఎస్, ఈగల్ ఆపరేషన్స్ ఎస్పీ ఎం. మహేశ్వరరాజు, ఐపీఎస్, బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్, ఈగల్ అడ్మిన్ ఎస్పీ జి. స్వరూపారాణి ఆదేశాల మేరకు ఈ ఆపరేషన్ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.ముందస్తు ప్రణాళికతో ప్రాంతాన్ని కార్డన్ చేసిన సిబ్బంది ఇళ్లతో పాటు ఖాళీ ప్రదేశాలు, అనుమానాస్పద ప్రాంతాలు, అసాంఘిక శక్తులు సంచరించే అవకాశం ఉన్న ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రజల వివరాలను ధ్రువీకరించడంతో పాటు నేర చరిత్ర ఉన్న వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టారు. మాదకద్రవ్యాల రవాణా, నిల్వ, వినియోగం, పంపిణీకి సంబంధించిన కార్యకలాపాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.తనిఖీల్లో పత్రాలు లేని ఆటోలు, ద్విచక్ర వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. సంబంధిత వాహన యజమానులపై మోటారు వాహన చట్టం ప్రకారం చర్యలు చేపట్టారు. వజ్ర ప్రహార్ లో భాగంగా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగిస్తూ నేరాలకు ముందస్తుగా అడ్డుకట్ట వేస్తామని పోలీసులు స్పష్టం చేశారు.చివరగా నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలనే ప్రతిజ్ఞను అందరితో చేయించారు.

## స్మశాన వాటిక, అభివృద్ధి పనులలో మంత్రి నిమ్మల రామానాయుడు శ్రమదానం.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగస్టు 23.** పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని తిల్లపూడి గ్రామంలో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదివారం తిల్లపూడి గ్రామస్తులతో కలసి స్మశాన వాటిక, అభివృద్ధి పనులలో స్వయంగా పాల్గొని శ్రమధానం చేశారు. మంత్రి నిమ్మల పిలుపుతో పలువురు మహిళలు పాల్గొని శ్రమదానం చేశారు. స్మశాన వాటిక నుండి చెత్త తరలింపు ట్రాక్టర్ ను మంత్రి నిమ్మల రామానాయుడు స్వయంగా నడిపి చెత్త తరలించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గంలో అన్ని శ్మశాన వాటికలను, సుందర వనాలుగా, ఆహ్లాదకర పార్కులుగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం గా పెట్టుకున్నామన్నారు. ప్రతి మనిషి చనిపోయిన తర్వాత, ఆఖరి మజిలీ ముగిసే స్మశానాలను పవిత్ర స్థలాలుగా భావించాలని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. గొడ్డలి పార్టీ రప్పా , రప్పా అంటూ రక్తాన్ని పారిస్తామంటుంటే, కూటమి ప్రభుత్వం అభివృద్ధి ,సంక్షేమాన్ని అందిస్తున్నదని ఇవన్నీ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. నియోజకవర్గం కూటమి నాయకులు, స్థానిక కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజకీయ కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నాం తుమ్మల బాబు. గొల్లప్రోలు జనసైనికుల అండ పట్టణ అధ్యక్షుడు మామిడాలు సూరిబాబు




**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు)పై ఇటీవల జరుగుతున్న అసత్య ప్రచారాలను, రాజకీయ కుట్రలను గొల్లప్రోలు పట్టణ జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని పట్టణ అధ్యక్షుడు మామిడాలు సూరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ ఆవిర్భావం నుండి తుమ్మల బాబు తో కలిసి నడిచిన తమకు ఆయన వ్యక్తిత్వం, నిబద్ధతపై పూర్తి నమ్మకం ఉందని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మామిడాలు సూరి బాబు మాట్లాడుతూ.. "జనసేన పార్టీ ఆవిర్భావం నుండి తుమ్మల బాబు నాయకత్వంలో మేము ఎన్నో ప్రజా పోరాటాలు, పార్టీ కార్యక్రమాలు నిర్వహించాం. ప్రజా సమస్యల పట్ల ఆయన తక్షణమే స్పందించే తీరు, నిస్వార్థమైన ఆయన రాజకీయం జిల్లావ్యాప్తంగా ఎందరో జనసైనికులకు ఆదర్శం. అలాంటి క్లీన్ ఇమేజ్ ఉన్న నాయకుడి ప్రతిష్ఠను ఎలాగైనా దెబ్బతీయాలనే కుట్రతోనే కొందరు కావాలనే వదంతులు, ఆధారరహిత ఆరోపణలను ప్రచారం చేస్తున్నారు" అని మండిపడ్డారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే ఇలాంటి వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని సూరిబాబు విమర్శించారు. ప్రజలు, జనసైనికులు ఎవరూ కూడా ఇలాంటి అసత్య ప్రచారాలను నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ విభేదాలు సహజమని, కానీ ఒకరి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా కుట్రలు చేయడం హీనమైన చర్య అని అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా, నిజం ఎప్పటికైనా వెలుగులోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాల పట్ల, ఆయన నాయకత్వం పట్ల తమకు ఎంతటి విశ్వాసం ఉందో, అంతే నిబద్ధతతో జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు కూడా గొల్లప్రోలు జనసైనికులు, నాయకులు పూర్తి అండగా నిలుస్తారని సూరిబాబు ప్రకటించారు." మేమున్నాం... జనసేన ఉంది... తుమ్మల బాబు జనసైనికుల అండ ఎప్పటికీ ఉంటుంది" అని ఈ సందర్భంగా మామిడాలు సూరిబాబు స్పష్టం చేశారు. బాబు పై కుట్రలు చేసే వారికి రాబోయే రోజుల్లో జనసైనికులు తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## ఘనంగా ఆటో యూనియన్ జేపీసీ నేత మర్మం శంకర్ జన్మదిన వేడుకలు

**యాచకులకు అన్నదానం చేసి మానవత్వం చాటుకున్న వైనం**


జన్మదిన సందర్భంగా యాచకులకు అన్నదానం చేస్తున్న మర్మం శంకర్ వెంట ఎస్.కే. అబ్దుల్ ఖాదర్, కిస్త శ్రీనివాసరావు, కృష్ణార్జునరావు మరియు మిత్రులు

**ఎటపాక, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల పరిధిలోని కేఎన్.పురం గ్రామానికి చెందిన ఆటో యూనియన్ జేపీసీ నాయకుడు మర్మం శంకర్ జన్మదిన వేడుకలను ఆదివారం ఎటపాక కేంద్రంలో అభిమానులు, మిత్రుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఆడంబరాలకు పోకుండా తన పుట్టినరోజు సందర్భంగా పలువురు యాచకులకు అన్నదానం ఏర్పాటు చేసి ఆయన తన సేవా స్ఫూర్తిని, మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా యాచకులకు స్వయంగా భోజన పొట్లాలు పంపిణీ చేసి వారి ఆశీస్సులు అందుకున్నారు. సమాజ హితాన్ని కాంక్షిస్తూ పుట్టినరోజున సేవా కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల స్థానికులు, పలువురు ప్రముఖులు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. సమాజ సేవ పట్ల శంకర్ చూపుతున్న నిబద్ధత అందరికీ ఆదర్శనీయమని కొనియాడారు. అనంతరం పలువురు స్నేహితులు, ఆటో యూనియన్ నాయకులు ఆయనకు శాలువాలు కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ఆటో ఫైనాన్స్ ప్రతినిధి ఎస్.కే. అబ్దుల్ ఖాదర్, కిస్ట శ్రీనివాసరావు, కృష్ణార్జునరావు, హరి, రాజు, వై. శ్రీను, టీ. బాబురావు, శేఖర్, శ్రవణ్, గోపయ్య, చినబాబు, చంటి, అంజి, సురేష్, సద్విక్, కొత్తపల్లి గణేష్‌లతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, ఆటో యూనియన్ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక పోరులో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి!..

**సి.పి.ఎం,పార్టీ జిల్లానాయకులు సున్నం రాజులు!..**



**వి.ఆర్.పురం,ఆగస్టు23(ప్రజాజ్యోతి ప్రతినిధి)**రాబోవు స్థానిక సంస్థలుఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సి.పి.ఎం,పార్టీ కార్యకర్తలు,సభ్యులు,శక్తివంచన లేకుండాపనిచేయాలని సి.పి.ఎం, పార్టీ జిల్లా నాయకులు సున్నం రాజులు,పిలుపునిచ్చారు. ఆదివారం,రామవరం జోన్ ముఖ్య కార్యకర్తల సమావేశం సోములు గుండెం గ్రామంలో కారం సుందరయ్య,అధ్యకతన జరిగినది, ఈసమావేశాన్ని ఉద్దేశించి,సి.పి.ఎం,పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు, మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలోమన పార్టీఅభ్యర్థులు గెలుపేలక్యంగా పార్టీసభ్యులు శక్తివంచన లేకుండా పని చేయాలని కోరారు. గట్టిగా కష్టపడి పనిచేస్తే మెజారిటీ స్థానాలు, గెలుస్తామని సూచించారు.రాబోవు స్థానిక పంచాయతీ ఎన్నికల్లో మెజారిటీ పంచాయతీల్లో సి.పి.ఎం,పార్టీ జెండా (ఎర్ర జెండా) ఎగురడం ఖాయమని వివరించారు. ఈ సమావేశానికి జిల్లాకమిటి సభ్యులు సోయం చినబాబు,ఎక్స్ సర్పంచులు, కుంజానాగిరెడ్డి, ఆసు లక్ష్మీయ్య,మండల కమిటి సభ్యులు పంకు సత్తిబాబు,పులి బొజ్జి,గొర్రె రాజు,కుకునూరు మురళి,ముఖ్యకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలు బాలికల హైస్కూల్‌లో స్పెషల్ క్యాంపెయిన్ డే: ఓటర్ల జాబితాను పరిశీలించిన బీజేపీ బీఎల్‌ఏ చిట్టా మధు





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు(ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్.ఐ.ఆర్ ఎన్నికల ప్రక్రియ కార్యక్రమంలో భాగంగా రెండు రోజులుగా నిర్వహిస్తున్న 'స్పెషల్ క్యాంపెయిన్ డే' ఆదివారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో బీజేపీ బూత్ లెవెల్ ఏజెంట్ చిట్టా మధు పాల్గొన్నారు.గొల్లప్రోలు మున్సిపాలిటీలో గతంలో ఉన్న 20 వార్డులను 23 వార్డులుగా పునర్విభజిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో వివరాలను ఈ సందర్భంగా చిట్టా మధు అధికారులను అడిగి తెలుసుకున్నారు. వార్డుల పెంపు నేపథ్యంలో మున్సిపల్ పరిధిలో పెరిగిన పోలింగ్ బూత్‌ల వివరాలను, ఓటర్ల జాబితాలో దొర్లిన తప్పుల సవరణలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా, జాబితాలో తప్పులు లేకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ అధికారులు , బీఎల్‌ఏలు, మ్యాపింగ్ ఓటర్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తీవ్రంగా ఖండిస్తున్నాం..!

**పవన్ కళ్యాణ్ నమ్మకమే తుమ్మల బాబు బలం**
**-- పెంకే జగదీష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్**



**కాకినాడ జిల్లా పిఠాపురం (ప్రజా జ్యోతి)** జనసేన పార్టీ ఆవిర్భావం నుండి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ, పార్టీ జెండాను భుజాన ఎత్తుకుని నిబద్ధతతో నడిచిన నాయకుడు తుమ్మల రామస్వామి ఆయన నిబద్ధత, నాయకత్వ పటిమపై పూర్తి నమ్మకంతోనే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆయనకు పలు కీలక బాధ్యతలను అప్పగించారు: కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడిగా కాకినాడ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ చైర్మన్‌గా పార్టీ ఐదుగురు సభ్యుల కోర్ కమిటీ సభ్యుడిగా అత్యంత కీలకమైన ఉమ్మడి జిల్లా డిసిసిబి బ్యాంక్ చైర్మన్‌గా ఇన్ని కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, సహకార రంగాన్ని రైతులకు మరింత చేరువ చేస్తున్న సమయంలో ఆయన ఎదుగుదలను చూసి ఓర్వలేక కొందరు స్వపక్షంలోనే ఉంటూ, మరికొందరు కూటమిలోని ప్రత్యర్థులతో చేతులు కలిపి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారనే అనుమానా లు వ్యక్తమవుతున్నాయి.

**అసలైన అవినీతి తిమింగలం ఎవరు...?**

ఈ రోజు వార్తల్లో, యూట్యూబ్ కథనాల్లో నిజానిజాలు విచారించకుండా బాబు పై ఆరోపణలు చేస్తున్న వారిని మేము ప్రశ్నిస్తున్నాం. అసలు అవినీతికి పాల్పడింది ఎవరు? నిష్పాక్షికమైన విచారణ లేకుండా నిర్ధారించడానికి మీరెవరు? గతంలో ప్రజలను దోచుకుని, సహకార వ్యవస్థలను నాశనం చేసిన అసలైన అవినీతి తిమింగలాలను వదిలేసి, రాత్రింబవళు కష్టపడి పనిచేసే ఒక జిల్లా స్థాయి నాయకుడి మనోధైర్యాన్ని దెబ్బతీయాలని చూస్తే జనసైనికులు చూస్తూ ఊరుకోరు.

**ఈ తప్పుడు కథనాల వెనుక సూత్రధారులు ఎవరు?**

పార్టీలో తుమ్మలబాబు వస్తున్న మంచి పేరు, ప్రజాదరణను జీర్ణించుకోలేక కొంతమంది కక్షపూరితంగా ఇటువంటి కథనాలను సృష్టిస్తున్నారని మేము భావిస్తున్నాం. ఏ ఆధారాలూ లేకుండా, కావాలని తప్పుడు సమాచారంతో కథనాలు రాయించడం వెనుక ఉన్న "నల్ల చొక్కాల" కుట్రదారుల అసలు రంగు త్వరలోనే బయటపడుతుంది.రాజకీయంగా ఎదుర్కోలేక, ఇలాంటి నీచమైన పద్ధతులతో బాబు ప్రతిష్టకు భంగం కలిగించాలని చూడటం పిరికిపంద చర్య.

**ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటాం..!**

తుమ్మల రామస్వామి ఎప్పుడూ పారదర్శకతకు, నిజాయితీకి కట్టుబడి ఉండే నాయకుడు. కూటమి శ్రేణుల్లో చిచ్చుపెట్టాలని చూసే ఇటువంటి కుట్రలను, దుష్ప్రచారాలను జనసైనికులు మరియు జిల్లా ప్రజలు ఎంతమాత్రం నమ్మరు.ఇటువంటి అసత్య కథనాలు ప్రచారం చేసే వారిపై, వాటి వెనుక ఉన్న సూత్రధారులపై చట్టపరంగా, రాజకీయంగా తగిన విధంగా స్పందిస్తాం అని పెంకే జగదీష్ స్పష్టం చేశారు.

## రాబోయే పంచాయతీ ఎలక్షన్లో జనసేన సిద్ధం

**టేకులబోరు లోని జనసేన పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న 100 మంది జనసైనికులు**

**జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు**





**కూనవరం : ఆగస్టు 23. ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం లోని టేకుల బోరు గ్రామంలో గల జనసేన పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు దాసరి నరేంద్ర కుమార్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశం లో కూనవరం మండల జనసేన పార్టీ నాయకులు పంచాయతీల్లోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో జనసేన పార్టీ బలోపేతం కోసం తొలి అడుగు పంచాయతీ ఎలక్షన్లు గెలవడమే అన్నారు. పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖలో పెను మార్పులు తీసుకువచ్చి గ్రామాల్లో వెలుగులు నింపారు. 24వ స్థానంలో ఉన్న పంచాయతీరాజ్ వ్యవస్థని ఒకటవ స్థానానికి తీసుకువచ్చి గ్రామాల్లోని రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను బాగు చేశారు. అటువంటి పంచాయతీరాజ్ శాఖలో జనసేన పార్టీ అభ్యర్థులు నిలబడి 100 కి 100% స్ట్రైక్ రేట్ కొడతారని అన్నారు. బలం ఉన్న ప్రతి చోట జనసేన పార్టీ అభ్యర్థులు నిలబడతారని ఈ సందర్భంగా మండలంలోని జన సైనికులకు తెలియజేశారు. ఇకమీదట ప్రతి గ్రామ గ్రామాన జనసేన జెండా ఎగురుతుందని అన్నారు. ఏ సమస్యలోనైనా ప్రతి జన సైనికుడు వెంట జనసేన పార్టీ ఉంటుందని హామీ ఇచ్చారు. పార్టీ అధిష్టానం నుండి వచ్చే సూచనల మేరకు అసెంబ్లీ ఎలక్షన్లో ఉన్నటువంటి పోటీ రేషియో కాకుండా స్థానిక సంస్థల ఎలక్షన్ లో జనసేన పార్టీ బలం ఉన్న ప్రతి చోటా పోటీ చేస్తుందని ఇక్కడ ఆ రేషియో పని చేయదని అన్నారు. అలాగే రాబోవు ఐదు రోజుల్లో అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుతామని అన్నారు. ఈ సమావేశంలో హాజరైన ప్రతి జనసైనికులు పార్టీని ఉద్దేశించి,ప్రతి జన సైనికుడు వారి యొక్క విలువైన సలహాలను గ్రామస్థాయిలో జనసేన పార్టీ బలోపేతం కోసం ఎటువంటి చర్యలను తీసుకో వాలో తెలియజేశారు. అనంతరం భోజన కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో కూనవరం జనసేన పార్టీ అధ్యక్షులు దాసరి నరేంద్ర కుమార్, కూనవరం జనసేన పార్టీ వైస్ ఎంపీపీ బండారు సాంబశివ రావు, కూనవరం మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ మల్లంపల్లి హేమంత్ గాంధీ, ఉపాధ్యక్షులు బుడుగుల బద్రి, టౌన్ ప్రెసిడెంట్ యాలం శ్రీకాంత్, పార్టీ సీనియర్ నాయకులు కుంజా అనిల్, సోడే ముత్తు, వెంకటాయపాలెం పంచాయతీ నుండి వాసు, టేకు బాక పంచాయతీ నుండి కృష్ణార్జున రావు, కాచవరం నుండి ప్రభాకర్, పోచవరం కాలనీ నుండి రేగ చందు, టేకుల బోరు నుండి పోతునూరి శ్రీరామ్,నాగరాజు, మౌళి. కొండరాజుపేట కుర్సం జోగారావు, చూచి రేవుల గూడెం నుండి కనితి వెంకటేష్,చిన్నార్కూరు నుండి పిచ్చిరెడ్డి, తేజ, కామయ్య, శేఖర్, కూనవరం నుండి మల్లంపల్లి సాయి, ప్రశాంత్, తదితర జనసైనికులు వీరమహిళలు పాల్గొన్నారు

## పాలిటెక్నిక్ మొదటి సంవత్సర పరీక్ష ఫలితాలలో శ్రీ సాయి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల విజయకేతనం





**రాయచోటి ఆగస్టు 23 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రాయచోటిలోని శ్రీ సాయి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విశేష ఉత్తీర్ణత సాధించారని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. ఈ. శ్రీనివాసమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ఎస్ సిమ్రాన్ 89.7 శాతం మార్కులతో మొదటి ర్యాంకు సాధించగా, జి సునీత 85 శాతం మార్కులతో రెండో ర్యాంకు, ఆర్ యజ్ఞశ్రీ చైతన్య 77.8 శాతం మార్కులతో మూడో ర్యాంకు సాధించినట్లు తెలిపారు.అలాగే ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో జి వినీల 98.2 శాతం మార్కులతో మొదటి ర్యాంకు, వై మైత్రి 94.4 శాతం మార్కులతో రెండో ర్యాంకు జి శశిధర్ 90.9 శాతం మార్కులతో మూడో ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులను అలాగే ఉత్తమ ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను డాక్టర్ కె. శ్రీనివాసమూర్తి అభినందించారు. ప్రతి విద్యార్థికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కళాశాలలో అత్యాధునిక మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని మిగిలిన విద్యార్థులు కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో కృషి చేయాలని, క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఏ. నరేష్, మేనేజ్‌మెంట్ ఢ ప్లేస్‌మెంట్స్ విభాగాధిపతి డాక్టర్ కె. ఇంతియాజ్ ఏ అండ్ డి ఎస్ విభాగాధిపతి పి. సుబహాన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి వి. ప్రతాప్ రావు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి. శ్రావణ్ కుమార్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి బి. సౌజన్య, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఏ. కరుణాకర్, బేసిక్ సైన్సెస్ ఢ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. నాగేంద్రతో పాటు కళాశాల అధ్యాపకులు విద్యార్థిని అభినందించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# సహచరుడి మృతితో భావోద్వేగానికి గురైన ఎస్పీ




**విజయనగరం ఆగస్టు 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**విధి నిర్వహణలో పోలీసు వాహనం ప్రమాదానికి గురై కానిస్టేబుల్ సీర వెంకట రమణ (49) మృతి చెందడంతో విజయనగరం జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్, ఐపీఎస్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తమతో కలిసి విధులు నిర్వహించిన పోలీసు కుటుంబంలోని ఒక మంచి సహచరుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. విజయనగరం మండలం కొండకరకాం గ్రామానికి విచారణ నిమిత్తం వెళ్లి తిరిగి వస్తుండగా పోలీసు వాహనం బ్రేక్ ఫెయిల్ అయి రహదారి పక్కనున్న సుమారు 20 అడుగుల లోతైన లోయలో పడింది. ఈ ప్రమాదంలో కానిస్టేబుల్ సీర వెంకట రమణ మృతి చెందగా, ఎస్సై వి.అశోక్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ జి.నాగేంద్ర ప్రసాద్, ఎఆర్ కానిస్టేబుల్/వాహన డ్రైవర్ కె.రాజబాబు తీవ్రంగా గాయపడ్డారు.సమాచారం అందిన వెంటనే ఎస్పీ ఎఆర్ దామోదర్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రుల పరిస్థితిని తెలుసుకున్నారు. వెంకట రమణను మెరుగైన చికిత్స కోసం తిరుమల మెడికవర్ ఆసుపత్రికి తరలించినప్పటికీ చికిత్స పొందుతూ మృతి చెందారు. ఎస్సై అశోక్ కుమార్‌కు ఎడమ కాలు విరగడంతో పాటు రిబ్స్, పెదవి భాగంలో గాయాలయ్యాయి. హెడ్ కానిస్టేబుల్ నాగేంద్ర ప్రసాద్ ఎడమ చేతి మణికట్టు వద్ద ఎముక విరగడంతో పాటు రిబ్స్‌కు గాయాలయ్యాయి. ఆయనను మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నంలోని అపోలో ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ కె.రాజబాబుకు నడుము భాగంలో ఎముక డిస్లొకేట్ కావడంతో శస్త్రచికిత్స చేశారు.సమాచారం అందుకున్న రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తిరుమల మెడికవర్ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. వారికి అందుతున్న వైద్యం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మృతుడు వెంకట రమణ కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై రాష్ట్ర హోంమంత్రికి సమాచారం అందించినట్లు మంత్రి తెలిపారు.వెంకట రమణ భార్య కుమారి, తల్లిదండ్రులను ఎస్పీ దామోదర్ పరామర్శించి ధైర్యం చెప్పారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పోస్టుమార్టం ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని డీఎస్పీ ఎస్.రాఘవులు ఆదేశించారు. అనంతరం జేఎన్‌టీయూ సమీపంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల హాస్టల్ భవనం మలుపు వద్ద ప్రమాద స్థలాన్ని ఎస్పీ పరిశీలించి, ప్రమాదం జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# పొందూరులో అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

- టిటిడి సౌజన్యంతో ,ఎమ్మెల్యే కూన రవికుమార్ ,సతీమణి కూన ప్రమీల ఆధ్వర్యంలో నిర్వహణ
- సుమారు 100 మంది దంపతులతో కళ్యాణ మహోత్సవం
- వేద పండితులు మంత్రోర్చనలతో వైభోపవేతంగా జరిగిన కార్యక్రమం
- గోవింద నామస్మరణతో మార్మోగిన ప్రాంగణం భక్తిశ్రద్ధలతో శ్రీనివాసుని కల్యాణోత్సవం









**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం ,కోరిన కోర్కెలు తీర్చే వైకుంఠ వాసుడు శ్రీ వెంకటేశ్వర స్వామి అటువంటి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని టిటిడి వారి సౌజన్యంతో రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్,ఎమ్మెల్యే సతీమణి , మాజీ ఎంపీపీ అయినటువంటి కూన ప్రమీల ఆధ్వర్యంలో పొందూరు మండల కేంద్రంలోని యర్రా వారి కళ్యాణ మండపంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.వేద పండితుల మంత్రూర్చనలు, మంగళవాయిద్యాల నడుమ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మి, శ్రీనివాసరావు దంపతులు, మాజీ పి. ఏ.సి.ఎస్ అధ్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ సతీమణి కూన సుధ ,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, నాల్గవ ఎంపీటీసీ బాడాన హారిక దంపతులు ,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు దంపతులు ,తాడివలస మాజీ సర్పంచ్ తమ్మినైన మణెమ్మ,జగన్నాథం దంపతులు,రిటైర్డ్ లెక్చరర్ దుంపల సన్యాసిరావు, దండా రవి, దండా మురళీ దంపతులతో పాటు సుమారు 100 మంది దంపతులు పాల్గొన్నారు. దీంతో వెంకటేశ్వరుని నామ స్మరణ తో ప్రాంగణం అంతా మారుమ్రోగింది. ఆధ్యాత్మిక వాతావరణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు గోవింద గోవిందా అంటూ స్వామిని వేడుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రజలందరికీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని, పచ్చని పాడి పంటలతో గ్రామం అంతా ఉండాలని ఆకాంక్షించారు. భక్తి, ఆధ్యాత్మి కతతో కూడిన ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను, భక్తిభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఎమ్మెల్యే సత్యప్రభకు వెన్నా శివ ఆధ్వర్యంలో ఘన సన్మానం

--కత్తిపూడిలో పీహెచ్‌సీ కోసం అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే

--పెదశంకర్లపూడి టీడీపీ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం




**కాకినాడ జిల్లా ఆగస్టు 23(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** శంఖవరం మండలం కత్తిపూడిలో పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలన్న ప్రజల విజ్ఞప్తిని అసెంబ్లీలో ప్రస్తావించి,ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభకు రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు.ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడిలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సుమారు వంద మందికి పైగా పాల్గొని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.కత్తిపూడిలో పీహెచ్‌సీ ఏర్పాటు చేస్తే జాతీయ రహదారిపై జరిగే ప్రమాదాల్లో గాయపడిన వారికి తక్షణ ప్రాథమిక వైద్యం అందే అవకాశం ఉంటుందని వెన్నా శివ పేర్కొన్నారు.ప్రజల విజ్ఞప్తికి స్పందించి అసెంబ్లీ వేదికగా కత్తిపూడి పీహెచ్‌సీ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే సత్యప్రభకు ధన్యవాదాలు తెలిపారు.పీహెచ్‌సీ ఏర్పాటుకు ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు బద్ది రామారావు,కత్తిపూడి సొసైటీ అధ్యక్షులు గాబు కృష్ణమూర్తి,మాజీ ఎంపీటీసీలు సాదనాల లక్ష్మిబాబు, కంచిబోయిన శ్రీను,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయుడు సూరిబాబు,కత్తిపూడి టౌన్ ప్రెసిడెంట్ కేళంగి జన,కొయ్యా రమణ,కత్తిపూడి యూత్ ప్రెసిడెంట్ గాబు శివ,యువ

## దుర్గాడలో 'స్వచ్ఛ ఆంధ్రా' ఈ-ఆటోను ప్రారంభించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)** దుర్గాడ గ్రామంలో స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ ఆధ్వర్యంలో తడి, పొడి చెత్త సేకరణ కోసం మంజూరైన 'ఈ-ఆటో' ఆదివారం ఘనంగా ప్రారంభించారు. కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ తుమ్మల బాబు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచడానికి, పర్యావరణ పరిరక్షణకు ఈ-ఆటోలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రజలందరూ తడి, పొడి చెత్తను విడివిడిగా అందించి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా మార్చడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ సూరిశెట్టి జయకృష్ణ, గొల్లప్రోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్. సెలట్ రాజు, దుర్గాడ పంచాయతీ అభివృద్ధి అధికారి జె. భీమగంగాధర్, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## వారది ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,ఆగస్ట్ 23 :**జంగారెడ్డిగూడెం జాబిల్లి హాస్పిటల్ నేతృత్వంలో ఆదివారం కుక్కునూరు మండల కేంద్రంలోని శ్లోక స్కూల్ ఆవరణలో వారధి ప్రెస్ క్లబ్ అధ్యర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైనది.పలు గ్రామాల నుంచి వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సుమారు 200 పైగా రోగులు శిబిరానికి తరలివచ్చారు.వైద్యులు అనిల్ కుమార్ నేతృత్వంలో పలు విభాగాల వైద్యులు రోగులను పరీక్షించారు.అవసరమైన రోగులకు రక్తపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.కాగా వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది.అనంతరం స్థానిక గ్రామీణ వైద్యులకు సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా స్థానిక తహసీల్దార్ పి.చలపతి రావు,టీడీపీ మండలం అధ్యక్షులు ములిశెట్టి నాగు,మాజీ సర్పంచ్ పిచ్చుక రాజు ఈ కార్యక్రమం ప్రారంభంచించారు.హాస్పిటల్ మేనేజర్ రవి,పీఆర్ఓ ఏడుకొండలు,వారధి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు,లక్ష్మణ స్వామి,నిమ్మల. ప్రసాద్,మంత్రి.గోపాల కృష్ణ,చాంద్ పాషా,బాల మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస కళ్యాణం ఏర్పాట్లను పరిశీలించనున్న మంత్రి మండిపల్లి

**ఈనెల 27న శ్రీవారి కల్యాణోత్సవం రోజు మంత్రివర్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**



**చిన్నమండెం, ఆగస్టు 23 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం కొత్తపల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ మల్లూరమ్మ ఆలయ ప్రాంగణంలో ఈ నెల 27న నిర్వహించనున్న శ్రీనివాస కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నేడు సాయంత్రం 05:30 గం.లకు పరిశీలించనున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలోని శ్రీనివాస కళ్యాణం ప్రాజెక్టులో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నెల 27న గురువారం ఉదయం 6 గంటలకు శ్రీనివాస కళ్యాణం నిర్వహించనున్నారు. కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరుకానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేపట్టిన ఏర్పాట్లను మంత్రి పరిశీలించనున్నారు. భక్తులకు అన్నప్రసాదం, తాగునీరు, ఇతర మౌలిక వసతుల కల్పనపై సంబంధిత నిర్వాహకులు, అధికారులతో మంత్రి సమీక్షించనున్నారు.కళ్యాణం రోజున సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ప్రత్యేక కార్యక్రమాలు, సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు అన్నమాచార్య కీర్తనలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సుమారు 10 వేల మంది భక్తులకు భోజన సదుపాయం కల్పించనున్నారు. విశాఖపట్నం నుంచి తిరుపతికి చేరుకోనున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, తిరుపతి విమానాశ్రయం నుంచి నేరుగా కార్యక్రమ ప్రాంగణానికి చేరుకుని ఏర్పాట్లను పరిశీలించనున్నారు.కావున పై కార్యక్రమంలో మండలంలోని కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మనవి.

# కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ఇంటింటా ప్రచారం

**--ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనలతో ఇంటింటా ప్రచారం**

**--పెద్దనాపల్లి,తూర్పు లక్ష్మీపురంలో కరపత్రాల పంపిణీ**

**--కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించిన ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి**

**కాకినాడ జిల్లా ఆగస్టు 23(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనలతో కూటమి ప్రభుత్వం రెండేళ్ల సుపరిపాలన, అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఏలేశ్వరం మండలంలోని పెద్దనాపల్లి, తూర్పు లక్ష్మీపురం గ్రామాల్లో ఇంటింటా కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పెద్దనాపల్లి గ్రామంలో ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) ఆధ్వర్యంలో ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి ధనేకుల భద్రరావు,యూనిట్ ఇన్‌చార్జి మైరాల కనకారావు,పార్టీ నాయకులు సుంకర సత్యనారాయణ,మాజీ సర్పంచ్ కనిసిరిపీ నాగరాజు పాల్గొన్నారు. తూర్పు లక్ష్మీపురం గ్రామంలోనూ



ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) పాల్గొని ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూర్ల అప్పారావు (బాసు),గంగిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మేడిశెట్టి బాబీ ఆధ్వర్యంలో జనసేన కార్యాలయానికి శంకుస్థాపన

**శంఖవరం : ఆగస్టు 23, (ప్రజా జ్యోతి న్యూస్)** మండలంలో గల కత్తిపూడి గ్రామంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయ నిర్మాణానికి కత్తిపూడిలో శంకుస్థాపన ఘనంగా చేశారు. జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త మేడిశెట్టి బాబీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి దాసం శేషారావు మరియు జనసేన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబీ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేస్తామని, ప్రతి కార్యకర్తకు, నాయకులకు అండగా ఉండేందుకు కత్తిపూడిలో నియోజకవర్గ కార్యాలయాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యాలయం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, మండలాల వారీగా కూడా పార్టీ కార్యాలయాలను ఏర్పాటు చేసి పార్టీని ప్రజలకు మరింత చేరువ చేస్తామని పేర్కొన్నారు. అనంతరం దాసం శేషారావు మాట్లాడుతూ నియోజకవర్గంలో మేడిశెట్టి బాబీ నాయకత్వంలో పార్టీ రోజురోజుకూ బలపడుతోందని, కార్యాలయం జనసైనికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో లింగపర్తి ప్యాక్స్ చైర్మన్ పెంటకోట మోహన్, తుని ఆత్మా బ్లాక్ వైస్ చైర్మన్





కరణం సుబ్రహ్మణ్యం, శంఖవరం మండల అధ్యక్షులు గాబు సుభాష్, మండల ఉపాధ్యక్షులు తలపంటి బుజ్జి, కత్తిపూడి గ్రామ అధ్యక్షులు పోసిన శ్రీను, కత్తిపూడి ప్యాక్స్ డైరెక్టర్ సర్నం జయబాబు, జగ్గంపేట ఆత్మా బ్లాక్ డైరెక్టర్ మాగపు వీరబాబు, కాకినాడ జిల్లా దిశ కమిటీ మెంబర్ జర్త సరస్వతి, ఏలేశ్వరం మండల ప్రధాన కార్యదర్శి గంగిరెడ్ల మణికంఠ, ఏలేశ్వరం మండల ఉపాధ్యక్షులు పలివెల వెంకటేష్, అచ్చే వీరబాబు, ప్రత్తిపాడు మండల ఉపాధ్యక్షులు సీరం శ్రీను, బందేల సత్యనారాయణ, కత్తిపూడి గ్రామ జనసేన నాయకులు కీర్తి కుమార్, ఇంధన సత్తి వీర్రాజు, యర్రంశెట్టి బాబ్జీ, కండిపల్లి ప్రవీణ్ కుమార్, సైతిన సాయి, పిల్లి దుర్గ, గాబు కృష్ణార్జున, గౌతు బుజ్జి, సీతంపేట జనసేన నాయకులు కొయ్య శ్రీను, కొయ్య స్వామి, నెల్లిపూడి జనసేన నాయకులు తలపంటి సత్యనారాయణ, కొంజెర్ల నాగేశ్వరరావు, నొక్కే వీరబాబు, కోరాడ జాన్, కొంతంగి కొత్తూరు నాయకులు తోకల కిరణ్, కొత్తపల్లి నాయకులు కోన సతీష్, గౌరవం జనసేన నాయకులు జంకుల కృపారావు, పెదమల్లాపురం జనసేన నాయకులు మాడేమ్ లక్ష్మణ్, జర్త శ్రీను, మండపం నాయకులు వేల్పుల ప్రసాద్, ఏలేశ్వరం మండల జనసేన నాయకులు ఆకుల నాని తదితరులు పాల్గొన్నారు,

# దుర్గాడ శివాలయంలో వైభవంగా విగ్రహ ప్రతిష్ఠా స్వర్ణోత్సవాలు





**: స్వామివారిని దర్శించుకున్న కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)** దుర్గాడ గ్రామంలో వేంచేసియున్న ప్రముఖ పుణ్యక్షేత్రం పంచాయతన సమేత శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామివారి ఆలయంలో శివుడి విగ్రహ ప్రతిష్ఠ జరిగి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం స్వర్ణోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ చారిత్రాత్మక ఆధ్యాత్మిక మహోత్సవంలో కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని, స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఆలయ అర్చకులు, వేద పండితులు మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ "పూర్ణకుంభం"తో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ గర్భాలయంలో ఉమా రామలింగేశ్వర స్వామివారికి జరిగిన ప్రత్యేక పూజలు, అభిషేకాలలో ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండితులు ఆయనకు వేదాశీర్వచనం చేసి, తీర్థప్రసాదాలను అందజేశారు.

**ఆధ్యాత్మిక కేంద్రంగా దుర్గాడ క్షేత్రం: ఎంపీ ఉదయ్ శ్రీనివాస్**

పూజ కార్యక్రమాల అనంతరం ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ... గత 50 సంవత్సరాలుగా దుర్గాడ గ్రామ ప్రజలకే కాకుండా, చుట్టుపక్కల ప్రాంతాల వారికి భక్తి విశ్వాసాలకు, ఆధ్యాత్మికతకు ప్రతీకగా ఉమా రామలింగేశ్వర స్వామివారి ఆలయం నిలిచిందని కొనియాడారు. ఇంతటి పురాతన, మహిమాన్విత ఆలయం మరింతగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. లోకకల్యాణం కోసం, నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. విగ్రహ ప్రతిష్ఠా స్వర్ణోత్సవాల సందర్భంగా గ్రామ సౌభాగ్యం, ప్రజా శ్రేయస్సు కోసం ఆలయ ప్రాంగణంలో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన 108 రోజుల ఏకధాటి భజన కార్యక్రమాన్ని ఎంపీ తిలకించారు. ఇంతటి సుదీర్ఘమైన, పవిత్రమైన ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను, గ్రామ పెద్దలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో శాంతిని, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ఈ వైభవ క్షేత్ర దర్శన కార్యక్రమంలో ఎంపీ తో పాటు డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు రాజమండ్రి సిటీ జనసేన పార్టీ ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ గొల్లప్రోలు రూరల్ జనసేన



పార్టీ ఇంచార్జ్ జ్యోతుల శ్రీనివాస్, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ధర్మకర్తలు భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించింది.

## పెదమల్లాపురంలో హనుమాన్ దళ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




**శంఖవరం :ఆగస్టు 23, (ప్రజాజ్యోతి న్యూస్)** తిల్లపూడి నూకరాజు కుటుంబ ఆత్మహత్య ఘటనకు కారణమైన సాదిక్ ఖాన్ ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శంఖవరం మండలం పెదమల్లాపురంలో హనుమాన్ దళ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ దళ్ అధ్యక్షులు గణేష్ కన్నా మాట్లాడుతూ, నూకరాజు, ఆయన భార్య మీనా, కుమార్తె సౌజన్య ఆత్మహత్యలకు, జగదీష్ రెడ్డి మృతికి కారణమైన సాదిక్ ఖాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో హనుమాన్ దళ్ సభ్యులు వరహాలు, గోపాల్ కృష్ణ, బీజేపీ నాయకులు చిలుకూరి రామ్ కుమార్, మాజీ సర్పంచ్ గుండు చెంచుబాబు, విశ్వానంద భారతి తదితరులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న నిశ్చల్ నాగిరెడ్డి, ద్వారకనాథ్ రెడ్డి



**రామాపురం ఆగస్టు 23 ప్రజా జ్యోతి** రామాపురం మండలం ఓబుల్‌రెడ్డిగారి పల్లెలో సుబ్బరాయుడు గారి కుమార్తె సృజని వెంకటరమణ నిశ్చితార్థ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుమారుడు నిశ్చల్ నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిశ్చితార్థ వేడుకలో పాల్గొని కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించారు. సృజని, వెంకటరమణల నూతన జీవిత ప్రయాణం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గాలివీటి సురేంద్ర రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు మదన్మోహన్ ,యంఎల్ వెంకటరామిరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు గంప సుబ్బరాయుడు, బండపల్లి బసిరెడ్డి, ప్రసాద్ రెడ్డి,యంఎల్ శివశంకర్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షాలకు ఇల్లు కోల్పోయిన కుటుంబానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆర్థిక భరోసా

**బాధిత కుటుంబానికి రూ.15,000 నగదు, నిత్యావసరాలు పంపిణీ చేసిన ఓదూరి కిషోర్**

**ప్రజల కష్టాల్లో తోడుండటమే జనసేన లక్ష్యం: ఫైవ్ మెన్ కమిటీ సభ్యుడు ఓదూరి కిషోర్**



**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం (ప్రజా జ్యోతి)** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధితులకు జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యులు కొణిదల పవన్ కళ్యాణ్ నేనున్నానంటూ కొండంత అండగా నిలిచారు. నియోజకవర్గ పరిధిలోని యు.కొత్తపల్లి మండలం, శ్రీరాంపురం పంచాయతీ పరిధి ముమ్మిడివారిపోడు గ్రామానికి చెందిన పోతురాజుల సత్యనారాయణ ఇల్లు ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పూర్తిగా కూలిపోయింది. నిలువ నీడ లేక, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఆ కుటుంబ ఉదంతం డిప్యూటీ సీఎం పవన్



కళ్యాణ్ దృష్టికి వెళ్ళింది. బాధిత కుటుంబ పరిస్థితిపై తక్షణమే స్పందించిన పవన్ కళ్యాణ్ , వారికి తక్షణ సాయం అందించాల్సిందిగా స్థానిక నాయకత్వాన్ని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు ఆదివారం పిఠాపురం నియోజకవర్గ జనసేన ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు ఓదూరి కిషోర్, పార్టీ ముఖ్య నాయకులు ముమ్మిడివారిపోడు గ్రామంలోని బాధిత కుటుంబాన్ని స్వయంగా సందర్శించారు. కూలిపోయిన ఇంటిని పరిశీలించి, సత్యనారాయణ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ తరఫున బాధిత కుటుంబానికి రూ. 15,000 నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. దాంతో పాటు తక్షణ ఉపశమనం కోసం రెండు బస్తాల బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలను పంపిణీ చేసి ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు ఓదూరి కిషోర్ మాట్లాడుతూ, ప్రజలకు ఏ కష్టం వచ్చినా తక్షణమే స్పందించి అండగా నిలవడం జనసేన పార్టీ ,తమ నాయకుడు పవన్ కళ్యాణ్ సేవా దృక్పథానికి నిదర్శనమన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా జనసేన కుటుంబం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున కూడా పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో శ్రీరాంపురం గ్రామ ఇన్‌చార్జ్ వెంకటరమణ, సీతయ్య కాపు, గంగాధర్, మణికంఠలతో పాటు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్థులు పాల్గొన్నారు. తమకు ఆపద కాలంలో తక్షణమే స్పందించి సాయం అందించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , జనసేన నాయకులకు బాధిత కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమై కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన శ్రేణులు సిద్ధం

## చింతూరు మండలంలోని 18 పంచాయతీలు, 12 ఎంపీటీసీ స్థానాల్లో పోటీకి సన్నద్ధత

### పార్టీ బలోపేతానికి దిశానిర్దేశం చేసిన నాయకులు



**చింతూరు ఆగష్టు 23 ప్రజాజ్యోతి** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొని చింతూరు మండలంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా మండల పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు సమావేశమయ్యారు. మండలంలోని 18 గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానాలు, 12 ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేసేందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధమవుతున్నాయని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా రంపచోడవరం నియోజకవర్గ వీర మహిళ తీగల కవిత మాట్లాడుతూ, ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఏజెన్సీ ప్రాంతాల్లో మౌలిక వసతులు, రహదారుల అభివృద్ధికి చర్యలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి జనసైనికుడు, వీర మహిళ సమిష్టిగా పనిచేసి ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగురవేసేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జనసేన మండల ప్రధాన కార్యదర్శి బేడే సతీష్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే పక్కా కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రజలతో మమేకమవుతూ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేస్తే చింతూరు మండలంలో జనసేన మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. సీనియర్ నాయకులు పెయ్యల నాగేశ్వరరావు మాట్లాడుతూ, పదవుల కోసం కాకుండా పార్టీ బలోపేతం, ప్రజాసేవ లక్ష్యంగా జనసైనికులు పనిచేయాలని అన్నారు. గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీని పటిష్టం చేసి ఎన్నికల్లో విజయానికి సమష్టి కృషి అవసరమని తెలిపారు. చింతూరు మండల అధ్యక్షులు మడివి రాజు మాట్లాడుతూ, పోటీ చేసే ప్రతి స్థానంలో విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని అన్నారు. గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగి ప్రజల సమస్యలపై నిరంతరం స్పందించాలని సూచించారు. మండల ఉపాధ్యక్షులు తీగల రవి మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు. కొత్త ఓటర్ల జాబితాలు పంచాయతీ సచివాలయాల వద్ద అందుబాటులో ఉన్నందున పార్టీ శ్రేణులు వాటిని పరిశీలించి ఎన్నికల సన్నద్ధతపై దృష్టి సారించాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో చింతూరు మండలంలోని అన్ని గ్రామాల్లో జనసేన బలాన్ని పెంచుతూ, పోటీ చేసే ప్రతి స్థానంలో విజయం సాధించేందుకు ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రారంభించాలని నాయకులు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జనసేన వీర మహిళ తీగల కవిత, సీనియర్ నాయకులు పెయ్యల నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు మడివి రాజు, మండల ఉపాధ్యక్షులు తీగల రవి, ప్రధాన కార్యదర్శ బేడే సతీష్, కారం దుర్గారావు, ఉయ్యిక వెంకటేష్, కార్యదర్శులు పయ్యాల ప్రవీణ్, సతీష్, బాబూదిన్, కారం కిరణ్, కలముల రమణారావు, మడివి రవి, శ్యామల హనుమంతరావు, ముచ్చిక శివ, సోడి వెంకట్, ముర్రం నాగయ్య, షేక్ సమీర్, పొడియం నాగార్జునతో పాటు పంచాయతీ అధ్యక్షులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# సగం హైదరాబాద్ లో సెటిలర్స్ ప్రభావమే...

# 28 నియోజకవర్గాల్లో 15 చోట్ల డామినేషన్

**హైదరాబాద్ :** ఆంధ్రా సెటిలర్స్ ఈసారి హైదరాబాద్‌లో ఓట్లేయడం లేదా.. అన్న విషయం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తెలంగాణ తర్వాత భారీగా ఓట్లు కేటగిరీలోకి వెళ్లడం, మరికొన్ని లక్షల ఓట్లు ఉండటం హైదరాబాద్ రాజకీయాలపై కొత్త చర్చకు తెరతీసింది. సెటిలర్స్ ప్రభావం ఉన్న నియోజకవర్గాల్లో ఓట్ల తగ్గుదల ఆసక్తికరంగా మారింది. తెలంగాణ ఎన్నికలు అనగానే ప్రత్యేకంగా చర్చకు వచ్చే అంశాల్లో ఆంధ్రా సెటిలర్స్ ఓట్లు ఒకటి. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఆంధ్రా ఓటర్లు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే కీలక వర్గంగా చాలాకాలంగా చర్చలో ఉంటున్నారు. కోర్ అర్బన్ ప్రాంతంలోని 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కనీసం 15 నియోజకవర్గాల్లో వీరి ప్రభావం గణనీయంగా ఉందనే అంచనాలు ఉన్నాయి.ప్రతి ఎన్నికల సమయంలో ఆంధ్రా సెటిలర్స్ ఓట్లు ఏ వైపు మొగ్గుతాయి? ఏ పార్టీకి లాభం చేకూరుతుంది? అనే చర్చ జరుగుతూనే ఉంటుంది. అయితే ఈసారి పరిస్థితి కొంత భిన్నంగా కనిపిస్తోంది.తెలంగాణలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియ?లో భారీ సంఖ్యలో ఓట్లు జాబితా నుంచి తొలగించడం మరికొన్ని ఓట్లను పెండింగ్‌లో ఉంచడం ఇప్పుడు కొత్త రాజకీయ చర్చకు దారితీస్తోంది. తెలంగాణలో ఎన్నికల సంఘం ప్రత్యేక ఓటరు సవరణ అంటే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓ షాకింగ్ విషయాన్ని బయటపెట్టింది. ముసాయిదా ప్రకటనలో ఏకంగా తెలంగాణలో ఇప్పటికే 73లక్షల ఓట్లను తొలగించారు. వీళ్లను లో పెట్టారు. అంటే గైర్హాజరు, వేరే ప్రాంతానికి మారిన వారు, తొలగించబడిన లేదా డూప్లికేట్ ఓటర్లుగా గుర్తించిన వారి ఓట్లు ఈ కేటగిరీలోకి వెళ్లాయి. అంటే.. మళ్లీ అప్లై చేసుకుంటే తప్ప ఈ ఓట్లు లేనట్లే. జూన్ నాటికి తెలంగాణలో మొత్తం 3 కోట్ల 38 లక్షల 26 వేల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 73 లక్షల ఓట్లు పోయాయంటే.. మొత్తం ఓటర్లలో దాదాపు 22 శాతం ఓట్లు జాబితా నుంచి బయటకు వెళ్లినట్టవుతుంది. తర్వాత తెలంగాణ ఓటర్ల జాబితాలో 2,64,87,213 ఓట్లు మిగిలాయి. అయితే ఈ ఓట్లన్నీ పూర్తిగా ధృవీకరించినవని చెప్పలేమని ఎన్నికల అధికారులు పేర్కొంటున్నారు. మరో 92,87,577 ఓట్లను విత్ హెల్డ్ కేటగిరీలో ఉంచారు. ఈ ఓట్లకు సంబంధించి మ్యాపింగ్‌లో తేడాలు, సమర్పించిన పత్రాలు 2002 రికార్డులతో సరిపోకపోవడం వంటి కారణాలతో వాలిడేషన్ పూర్తికాలేదని చెబుతున్నారు.అంటే తెలంగాణలో తొలగించబడిన 73 లక్షల ఓట్లతో పాటు మరో దాదాపు 93 లక్షల ఓట్లు కూడా ప్రస్తుతం తుది స్థితిలో లేవు.తొలగించిన, పెండింగ్‌లో ఉంచిన ఓట్లను కలిపితే ఈ సంఖ్య దాదాపు 1.66 కోట్లు.అంటే తెలంగాణ మొత్తం ఓటర్లలో దాదాపు సగం ఓట్లు ఏదో ఒక రకంగా ప్రభావానికి లోనైనట్టుగా కనిపిస్తోంది.ఇక్కడే అసలు కీలకమైన విషయం బయటకు వస్తోంది. తెలంగాణలో కేటగిరీలోకి వెళ్లిన 73 లక్షల ఓట్లలో 43 లక్షల ఓట్లు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాల పరిధిలోనే ఉన్నాయని లెక్కలు సూచిస్తున్నాయి. అంటే తెలంగాణలోని 33 జిల్లాల్లో తొలగించబడిన ఓట్లలో దాదాపు 60 శాతం ఈ మూడు జిల్లాల్లోనే ఉన్నాయి. ఇదే సమయంలో ఈ మూడు జిల్లాల్లో మరో 39 లక్షల ఓట్లు అభ్యంతరాలు, మ్యాపింగ్ లేదా ఇతర ధృవీకరణ సమస్యల కారణంగా పెండింగ్‌లో ఉన్నట్లు చెబుతున్నారు. అంటే తొలగించబడిన లేదా ఇంకా పూర్తిగా ఆమోదించబడని ఓట్లలో దాదాపు 83 లక్షలు కేవలం ఈ మూడు జిల్లాల పరిధిలోనే ఉన్నాయి.ఇక్కడి నుంచే కేవలం ఓటర్ల లెక్కలకు సంబంధించిన అంశమేనా? లేక హైదరాబాద్ రాజకీయ సమీకరణాలపై కూడా ప్రభావం చూపుతుందా? అనే ప్రశ్న మొదలవుతోంది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతంలో ఇందులో 43 లక్షల ఓట్లు కేటగిరీలోకి వెళ్లినట్లు లెక్కలు చెబుతున్నాయి. అంటే మెట్రోపాలిటన్ ప్రాంతంలోని దాదాపు 37 శాతం ఓట్లు ప్రభావితమయ్యాయి. తెలంగాణలో నమోదైన ప్రతి 100 ఓట్లలో దాదాపు 59 ఓట్లు హైదరాబాద్ మెట్రో ప్రాంతం నుంచే ఉన్నట్లు కనిపిస్తోంది.అయితే ఈ 43 లక్షల ఓట్లన్నీ ఆంధ్రా సెటిలర్స్‌వే అని చెప్పడానికి ఆధారం లేదుహైదరాబాద్ ఒక మెట్రో నగరం కావడంతో తెలంగాణలోని ఇతర జిల్లాల నుంచి, అలాగే ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారు. అయితే ఆంధ్రా సెటిలర్స్ ప్రభావం ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో ఈ మార్పులు రాజకీయంగా ఆసక్తికరంగా మారాయి.మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, మల్కాజ్‌గిరి నియోజకవర్గాల్లో ఆంధ్రా సెటిలర్స్ ప్రభావం ఎక్కువగా ఉందనే చర్చ ఉంది. రంగారెడ్డి, హైదరాబాద్ పరిధిలోని శేరిలింగంపల్లి, పటాన్‌చెరు, జూబ్లీహిల్స్, సనత్‌నగర్, ఖైరతాబాద్, రాజేంద్రనగర్, ఎల్‌బీనగర్ వంటి నియోజకవర్గాల్లో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తుంది. మొత్తంగా కోర్ అర్బన్ ప్రాంతంలోని 28 నియోజకవర్గాల్లో దాదాపు 15 చోట్ల ఆంధ్రా సెటిలర్స్ ప్రభావం స్పష్టంగా ఉంటుందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇక కొన్ని నియోజకవర్గాల్లో ఎన్యూమరేషన్ తిరిగి ఇవ్వని వారి శాతం కూడా గమనించదగ్గ స్థాయిలో ఉంది. సనత్‌నగర్‌లో 45 శాతం, జూబ్లీహిల్స్‌లో 45 శాతం, ముషీరాబాద్‌లో 43 శాతం, ఎల్‌బీనగర్‌లో 44 శాతం ఫారాలు తిరిగి ఇవ్వలేదని లెక్కలు చెబుతున్నాయి. అయితే వీరంతా ఆంధ్రా సెటిలర్స్ అని చెప్పలేం కానీ.. ఈ నియోజకవర్గాల పరిధిలో ఆంధ్రా ప్రజలు ఎక్కువగా ఉంటున్నారన్నది నిజం.

వాళ్లలో మెజారిటీ ఆంధ్రా ప్రాంతంలోనే ఓటుహక్కును కొనసాగించుకున్నారు. ఈ విషయంలు క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లినప్పుడు కూడా తెలిసింది. చాలా కాలనీల్లో " మేం మా ఊళ్లలోనే ఓటును కొనసాగించుకుంటాం" అని చెప్పారు. నియోజకవర్గాల వారీగా చూస్తే కొన్ని ప్రాంతాల్లో ఓట్ల తగ్గుదల గణనీయంగా కనిపిస్తోంది. శేరిలింగంపల్లిలో 3.2 లక్షలకు పైగా ఓట్లు తగ్గాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అత్యధికంగా, దాదాపు 42 శాతం ఓట్లు తగ్గిన నియోజకవర్గంగా ఇది నిలిచింది. ఆ తర్వాత ఎల్‌బీనగర్‌లో 2.7 లక్షలు, రాజేంద్రనగర్‌లో 2.4 లక్షలు, మహేశ్వరంలో 2.3 లక్షల ఓట్లు తగ్గినట్లు లెక్కలు చెబుతున్నాయి.అయితే ఒక నియోజకవర్గంలో ఎన్ని ఓట్లు తగ్గాయి అన్నది మాత్రమే రాజకీయంగా ముఖ్యం కాదు. ఎవరి ఓట్లు తగ్గాయి? అన్నదే అసలు ప్రశ్న. ఎందుకంటే ఓటర్ల సంఖ్య తగ్గడం ప్రతి పార్టీపై ఒకే విధమైన ప్రభావాన్ని చూపదు.ఈ మూడు జిల్లాల్లో హైదరాబాద్ జిల్లాకు ప్రత్యేక పరిస్థితి ఉంది. పాతబస్తీతో పాటు నగరంలోని అనేక ప్రాంతాలను కలుపుకున్న హైదరాబాద్ జిల్లాలో 47 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు.

వారిలో దాదాపు 19 లక్షల మంది తిరిగి రిజిస్టర్ చేసుకోలేదని లెక్కలు చెబుతున్నాయి. అంటే దాదాపు 40 శాతం ఓటర్లపై ప్రభావం పడినట్టుగా కనిపిస్తోంది. పాతబస్తీ ప్రాంతంలో అనేక మంది ఓటర్లకు సరైన పత్రాలు లేకపోవడం, ప్రక్రియలో అవసరమైన డాక్యుమెంట్లను సమర్పించలేకపోవడం వంటి కారణాలు కూడా ఈ పరిస్థితికి కారణమై ఉండవచ్చని చెబుతున్నారు. డాక్యుమెంట్లు ఇచ్చిన వారిలో కూడా 12లక్షల మందికి ఇక్కడ నోటీసులు ఇచ్చారు. ఇప్పటికే తొలగించబడిన ఓట్లతో పాటు మరో భారీ సంఖ్యలో ఓటర్లకు ఎన్నికల సంఘం నుంచి నోటీసులు వెళ్తున్నాయి. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాల్లో మరో 27 లక్షల ఓట్లకు సంబంధించి నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. పత్రాల్లో తప్పులు, 2002 మ్యాపింగ్‌తో సరిపోని వివరాలు వంటి కారణాలతో ఈ నోటీసులు ఇచ్చారు.

ఈ ఓట్లలో ఎన్ని తిరిగి ధృవీకరించబడతాయి? ఎన్ని ఓట్లు తుది జాబితాలోకి వస్తాయి? అనేది తదుపరి ప్రక్రియలో తేలాల్సి ఉంది. హైదరాబాద్ జిల్లాలో 12లక్షల మందికి నోటీసులు వెళ్లాయి. తొలగించిన ఓట్లకు ఇవి అదనం.

తెలంగాణ ఏర్పడిన తర్వాత హైదరాబాద్‌లో స్థిరపడిన ఆంధ్రా సెటిలర్స్... రాజకీయంగా కొంత ప్రభావం చూపించారు. వీరిలో కొంతమంది ఇక్కడ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన వారున్నారు. ఇప్పుడు ఓట్ల రివిజన్ తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోనుందా అన్న చర్చ మొదలైంది. ఇక్కడ సెటిలైన వారు.. హైదరాబాద్ ఓటర్లుగా పూర్తిగా మారారా?లేక... "మా ఓటు సొంత రాష్ట్రంలోనే కొనసాగాలి" అని నిర్ణయించుకున్నారా? అనే ప్రశ్న వస్తోంది. రెండో పరిస్థితి పెద్ద సంఖ్యలో నిజమైతే ఒక ఆసక్తికరమైన పరిస్థితి ఏర్పడుతుంది.

"హైదరాబాద్‌లో ఆంధ్రా జనాభా కనిపిస్తుంది. కానీ ఆంధ్రా ఓటు కనిపించదు." ఇది హైదరాబాద్‌లోని రాజకీయ పార్టీలకు కీలకమైన అంశంగా మారే అవకాశం ఉంది.హైదరాబాద్‌లోని ఆంధ్రా సెటిలర్స్ ఓట్లన్నీ ఒకే పార్టీకి వెళ్తాయనే అభిప్రాయం కూడా పూర్తిగా సరైంది కాదు. తెలుగుదేశం పార్టీ తెలంగాణలో యాక్టివ్‌గా ఉన్న సమయంలో ఆంధ్రా సెటిలర్స్‌లో కొంత మొగ్గ ఆ పార్టీ వైపు ఉండేదనే రాజకీయ విశ్లేషణలు ఉన్నాయి. కానీ ఇప్పుడు తెలంగాణ రాజకీయ పరిస్థితి మారిపోయింది. తెలంగాణలో ప్రధాన రాజకీయ పోటీ తెలంగాణకు చెందిన పార్టీల మధ్యనే సాగుతోంది. అందువల్ల ఓటర్ల సంఖ్య తగ్గడం వల్ల ఏ పార్టీకి ఎంత నష్టం? ఏ పార్టీకి ఎంత లాభం? అనేది ఇప్పుడే కచ్చితంగా చెప్పడం కష్టం.నాఎఖీ ప్రక్రియ కేవలం ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన పరిపాలనా ప్రక్రియ మాత్రమే. అయితే కేవలం మూడు జిల్లాల పరిధిలోనే దాదాపు 80లక్షల ఓట్లు తొలగిపోవడం, పెండింగ్‌లో ఉండటం అనేది.. చిన్న విషయం కాదు. ఇది భవిష్యత్‌లో రాజకీయంగా తీవ్ర ప్రభావాన్ని చూపించే అంశం. ముఖ్యంగా ఆంధ్రా సెటిలర్స్ ప్రభావం ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో ఓట్ల సంఖ్యలో వచ్చిన మార్పులతో రాజకీయ పార్టీలు తమ ప్లానింగ్ మార్చుకోవలసి పరిస్థితి. ఇక ఏ ప్రభావాలకు లొంగని పాతబస్తీ ప్రాంతం కూడా ఈ?సారి కుదుపునకు గురైంది. ప్రత్యేకంగా ప్రభావం ఉన్న నియోజకవర్గాల్లో 35శాతం ఓట్లు తగ్గిపోయాయి. ఏకపక్ష మెజార్టీలతో గెలుస్తున్న కు ఇది కాస్త ఇబ్బందికరమే. ఇది గెలుపుపై ప్రభావం చూపకపోయినా.. మిగిలిన పార్టీలకు పోటీ ఇవ్వడానికి అవకాశం కల్పిస్తుంది. ఆంధ్రావాళ్ల ఓట్లన్నీ తెలంగాణ నుంచి వెళ్లిపోయావా..కు భారీ గండి పడబోతోందా అన్నది తుది ఓటర్ల జాబితా పూర్తయిన తర్వాతనే తేలనుంది.

## జె.వి. నగర్‌లో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి** జె.వి. నగర్‌లో 'రెండేళ్ల నమ్మకం సంక్షేమం అభివృద్ధి' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను కోరారు. ప్రధానంగా 18వ డివిజన్‌లోని భాకరపేట బ్రిడ్జి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. అతి త్వరలోనే సమస్యకు పరిష్కారం చూపి, ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## మంచిర్యాలలో కాంగ్రెస్ లొల్లి పేరుతో అసత్య ప్రచారం తగదు

**6వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి మేకల అశ్విని ఏ వర్గంలో చేరలేదు**

**సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్**

**మంచిర్యాల :** మంచిర్యాలలో కాంగ్రెస్‌లో లొల్లి అంటూ ఓ పత్రికలో (ప్రజాజ్యోతి కాదు ) ప్రచురితమైన కథనంలో 6వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి మేకల అశ్విని ఒక రాజకీయ వర్గంలో చేరినట్లు పేర్కొనడం పూర్తిగా అవాస్తవమని, ఆ ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ తెలిపారు. వ్యక్తిగత పోకడలు, స్వప్రయోజనాల కోసం రాజకీయంగా నిబద్ధతతో పనిచేస్తున్న వ్యక్తులపై తప్పుడు ప్రచారం చేయడం సరికాదని అన్నారు. మేకల అశ్విని ఎలాంటి రాజకీయ వర్గ మార్పులకు పాల్పడలేదని, కమ్యూనిస్టు పార్టీ పట్ల నిబద్ధతతో, సిద్ధాంతపరమైన విలువలకు కట్టుబడి పనిచేస్తున్నారని రామడుగు లక్ష్మణ్ స్పష్టం చేశారు. వాస్తవాలను నిర్ధారించుకో కుండా వ్యక్తుల పేర్లను రాజకీయ వర్గాలతో ముడిపెట్టి వార్తలు రాయడం సరికాదన్నారు. "బూర్జువా సంస్కృతిని కమ్యూనిస్టులకు అంటకట్టవద్దు. మేము నిలకడగా, నిబద్ధతతో పనిచేసే వాళ్లం" అని ఆయన అన్నారు. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, నాయకులు పదవులు, వ్యక్తిగత ప్రయోజనాల కోసం తమ రాజకీయ విధానాలను మార్చుకునే వారు కాదని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ సిద్ధాంతపరంగా ముందుకు సాగుతారని తెలిపారు. ఎవరైనా కావాలని తప్పుడు సమాచారం ఇచ్చినా, వాస్తవాలను తెలుసుకోకుండా ప్రచురించినా అది "సూర్యుడిపై ఉమ్మివేయడానికి ప్రయత్నించినట్టే" అవుతుందని, ఇలాంటి తప్పుడు ప్రచారాలతో కమ్యూనిస్టుల నిబద్ధతను దెబ్బతీయలేరని రామడుగు లక్ష్మణ్ అన్నారు. పత్రికలో ప్రచురితమైన సదరు కథనంలోని తప్పుడు సమాచారాన్ని వెంటనే సరిదిద్ది, వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## టైగర్ జోన్ రద్దు చేయాలి-ఏకో సెన్సిటివ్ జోన్ ఎత్తివేయాలి

**రిలే నిరాహారదీక్ష చేపట్టిన భూమాచారి**

**జన్నారం :** జన్నారం డివిజన్ లోని కవ్వాల్ టైగర్ జోన్ రద్దు చేయాలని, ఏకో సెన్సిటివ్ జోన్ ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ సామాజిక పోరాట సమితి మండల అధ్యక్షుడు శ్రీరా ముల భూమాచారి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు.ఈ రిలే నిరాహారదీక్ష కు మండల వర్తక వ్యాపారులు, పలు పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు, కుల సంఘాలు, పలువురు సర్పంచులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా భూమాచారి మాట్లాడుతూ కవ్వాల్ టైగర్ జోన్ ఆంక్షలు ఎత్తివేయడం కాదు పూర్తిగా కవ్వాల్ టైగర్ జోన్ ను ఎత్తివేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలని, ఎకో సెన్సిటివ్ జోన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. టైగర్ జోన్ పేరుతో జన్నారం రేంజిలో సస్పెండ్ చేసిన అటవీ శాఖ ఉద్యోగులను విధుల్లో చేర్చుకొని సర్వీసులో ఎలాంటి మరకలు లేకుండా పూర్తి జీతం చెల్లించాలని కోరారు. గుడిహత్నూర్ నుండి జన్నారం మీదుగా కరీంనగర్ వరకు నాలుగు వరుసల జాతీయ రహదారిని వెంటనే ఏర్పాటు చేయాలని, మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ పై అటవీశాఖ అధికారులు పెట్టిన కేసులు బేషరతుగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. టైగర్ జోన్ ఎత్తివేసే వరకు రిలే నిరాహార దీక్ష కొనసాగుతుందని, 41 రోజుల తర్వాత టైగర్ జోన్ ఎత్తివేయక పోతే ఆమరణ నిరాహారదీక్ష చేపడతారని హెచ్చరించారు. ఈ రిలే నిరాహార దీక్షకు మండలవాసులు, అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.

# మధుబాలగా మారేందుకు?

బాలీవుడ్ లెజెండరీ హీరోయిన్ మధుబాల బయోపిక్‌ను అగ్ర దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ ప్రకటించిన నాటినుంచీ.. మధుబాలగా మెప్పించే హీరోయిన్ ఎవరు? అనే ప్రశ్న బాలీవుడ్‌లో బలంగా వినిపిస్తున్నది. ఈ పాత్రలో ఫలానా హీరోయిన్ నటించనున్నదంటూ పలు హీరోయిన్ల పేర్లు కూడా వినిపించాయి. అయితే.. చివరకు మధుబాల పాత్రకు 'దురంధర్' బ్యూటీ సారా అర్జున్‌ని ఎంపిక చేసినట్టు సమాచారం. నటన, హావభావాలు, డ్యాన్స్ మూమెంట్స్, శరీరక భాష.. ఇలా అన్ని విషయాల్లోనూ మధుబాలను తలపించేందుకు సారా కఠినంగా శ్రమిస్తున్నట్టు బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఈ పాత్ర కోసం ఆమె ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకుంటున్నదట. సంజయ్‌లీలా భన్సాలీ సినిమాలు ఎంత గ్రాండియర్‌గా ఉంటాయో తెలిసిందే. ఈ చిత్రాన్ని ఆయన నిర్మిస్తుండగా, జస్మీత్ కె.రీన్ దర్శకత్వం వహిస్తున్నారు.






# ఇంటర్వెల్ బ్యాంగ్ భాగ్యనగరంలో?

'రాకా' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్. తన గత చిత్రాలకు భిన్నంగా, వైవిధ్యమైన కథ, కథనాలతో అత్యంత భారీగా దర్శకుడు అట్లీ రూపొందిస్తున్న ఈ చిత్రంపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలే ఉన్నాయి. మాఫియా నేపథ్యంలో ఓ డాన్ చుట్టూ ఈ సినిమా కథ నడుస్తుందని సమాచారం. సైన్స్ ఫిక్షన్ అంశాలు కూడా ఈ కథలో ఉన్నట్టు వినికిడి. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం ముంబైలో జరుగుతున్నది. ఈ షెడ్యూల్ అనంతరం హైదరాబాద్ ఆర్ఎఫ్‌సీలో మరో షెడ్యూల్‌ని దర్శకుడు అట్లీ ప్లాన్ చేశారు. దీనికోసం ఓ భారీ సెట్‌ని కూడా నిర్మిస్తున్నారు. ఈ సెట్‌లోనే ఇంటర్వెల్ బ్యాంగ్‌ని చిత్రీకరిస్తారట. అలాగే, కొన్ని యాక్షన్ సన్నివేశాలను కూడా తీస్తారని తెలిసింది. దీపిక పదుకోన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో మృణాళ్‌ఠాకూర్, జాన్వీ కపూర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. సన్ పిక్చర్స్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ పాన్‌ఇండియా సినిమాను నిర్మిస్తున్నది.



# స్వరాన్వేషణలో... 50 భాషల్లో 'వారణాసి' విడుదల

తెరపై కనిపించే తారలు వేరు... వాళ్లు పలికే సంభాషణలు పలికేవాళ్లు వేరు. మరి... తెరపై కనిపించే వ్యక్తి హావభావాలకు తగ్గట్టుగా సంభాషణలు పలికే వ్యక్తి కంఠస్వరం ఉండాలి కదా. ప్రస్తుతం రాజమౌళి అలా మ్యాచ్ అయ్యే 'వాయిస్'ల కోసం అన్వేషిస్తున్నారని సమాచారం. మహేశ్‌బాబు హీరోగా తాను తెరకెక్కిస్తున్న 'వారణాసి' కోసమే రాజమౌళి దాదాపు పదిహేను వందల మంది వాయిస్ ఆర్టిస్ట్‌లను పరిశీలించి, మ్యాచ్ అయ్యేవారితో డబ్బింగ్ చెప్పించాలని అనుకుంటున్నారట. ఇంతకీ 1500 మంది ఆర్టిస్ట్‌లు ఎందుకు అంటే... 'వారణాసి'ని ప్రపంచవ్యాప్తంగా 50 భాషల్లో విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారని టాక్. అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని మిగతా భాషల్లోనూ అనువదించి, విడుదల చేస్తారు. సో... పాత్రలకు సరిగ్గా సరి పోయే గొంతులను ఎంపిక చేసి, ఆయా భాషల్లో డబ్బింగ్ చెప్పించాలనుకుంటున్నారట. ఇన్ని వాయిస్‌లంటే ఏఐ ద్వారా కూడా చేయొచ్చు. కానీ, భావోద్వేగాలు సహజంగా ఉండాలంటే మనుషులతోనే మాట్లాడించాలనుకుంటున్నారట. అందుకే 'రియల్ వాయిస్'లను ఎంపిక చేయాలనుకుంటున్నారని భోగట్టా. రాజమౌళి టీమ్ ప్రస్తుతం ఈ ఆడిషన్స్ చేసే పని మీద ఉందని తెలిసింది. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా మొత్తం 120 దేశాల్లో 2027 ఏప్రిల్ 7న విడుదల కానుంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,